17 సంవత్సరాలు
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 11 మే 2024 | పేజీలు 10

# డీఐజీని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** అనంతపురం రేంజ్ నూతన డిఐజిగా భాధ్యతలు చేపట్టిన షేముషీ బాజపాయి శనివారం చిత్తూరు నగరానికి విచ్చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు డిఐజి షేముషీ బాజ పాయిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# అయోమయంలో నేదురుమల్లి... ఆనందంలో కురుగొండ్ల

**అమరావతి మేజర్‌న్యూస్:** దాదాపు మూడు దశాబ్దాల పాటు రాజకీయ రంగంలో ఒక వెలుగు వెలిగిన కుటుంబం వారిది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయాలలో అప్పట్లో ఆ కుటుంబం హవా అంతా ఇంతా కాదు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ఓ మారుమూల ప్రాంతం వాకాడు నుంచి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి అనే సామాన్య ఉపాధ్యాయుడు రాజకీయాలలోకి వచ్చి అంచెలంచెలుగా ఎదుగుతూ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మంత్రి, రాజ్యసభ, ముఖ్యమంత్రి ఎన్ని పదవులుంటే అన్ని పదవులకి వన్నె తెచ్చిన ఆరడుగుల ఆజానుబాహుడు నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ వంటి అగ్ర నాయకులతో జనార్ధన్ రెడ్డి నెరిపిన రాజకీయం దేశ రాజకీయాలలోనే ఓ అపురూప ఘట్టం. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి రాజకీయాలలోకి వచ్చి తాను ప్రాతినిధ్యం వహించి రాజకీయాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వెంకటగిరిలో తన అనుచరులతో దుర్భేద్యమైన కోట నిర్మించారు. అంతటి ఘనమైన చరిత్ర ఉన్న మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి పేరు దేశ రాజకీయాలతో పాటు, ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి ముఖ్యమంత్రి స్థాయి వరకు వెళ్లిన వెంకటగిరి నియోజకవర్గంలో కూడా ఆయన రూపం, ఆయన పేరు అజరామరం. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి రాజకీయాల నుంచి నెమ్మదిగా విరామం తీసుకుంటూనే ఆయన సతీమణి రాజ్యలక్ష్మిని రాజకీయ రంగ ప్రవేశం చేయించి వెంకటగిరి నియోజకవర్గం నుంచి



ఎమ్మెల్యేగా గెలిపించి చట్టసభల్లోకి పంపించారు. రాజ్యలక్ష్మి కూడా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా ఎన్నికై వెంకటగిరి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. ఇది నాణేనికి ఒక వైపు మాత్రమే... ఆ నాణేన్ని తిప్పి చూస్తే నేదురుమల్లి నిర్మించుకున్న శత్రు దుర్భేద్యమైన

మిగతా 4లో

# ఆ "రెండు" కులాలే భరత్ ఓటమికి అడ్డంకి

- మరో కారణం నాన్ లోకల్
- కానీ మాది పక్క లోకల్ అంటున్న వైనం
- తెలంగాణ హైదరాబాదులో లిక్కర్ వ్యాపారాలు
- కుప్పంలో రాజకీయాలు
- హైదరాబాదు నుంచి భరత్ సైన్యం పేరుతో కుప్పంలో అల్లరి మూకల హల్ చల్
- పెద్ద మొత్తంలో డబ్బులు ప్రజలకు ఓటర్లకు పంచే ప్రయత్నాలు
- తండ్రి మృతి చెందడంతో ఆ స్థానంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా భరత్‌కు మొదటి అవకాశం
- అయితే సీఎం రేస్‌లో ఉన్న నారా చంద్రబాబునాయుడుతో ఢీకొట్టడం కష్టమే
- దీంతో 2024 ఎన్నికల్లో ఆయనకు ఓటమి తప్పదు అంటున్న నియోజకవర్గ ఓటర్లు ప్రజలు రాజకీయ విశ్లేషకులు

**అమరావతి మేజర్‌న్యూస్:** కుప్పంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న భరత్‌కు పెద్దగా రాజకీయ అనుభవం లేదు. ఆయన తండ్రి ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తండ్రి కుప్పం నుంచి పలు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన నేపథ్యం. 2024 ఎన్నికల్లో కూడా ఆయనకు వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున సీటు ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం ఆలోచించినట్లు సమాచారం. అయితే ఈ మధ్యకాలంలో ఆయన మృతి చెందాడు. దీంతో ఎంతోమంది వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో వచ్చారు. అయితే వారిని కాదని బిసి వన్నెకుల క్షత్రియ కులానికి చెందిన భరత్‌కు వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అయితే కుప్పంలోని రెడ్డి, గాండ్ల రెండు కులాలు చెందిన పెద్దలు ఓటర్లు ప్రజలు పూర్తిగా భరత్‌కు వ్యతిరేకులు ఆయనకు వైకాపా తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం జీర్ణించుకోలేక పోతున్నారు. దీంట్లో మొదటగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు మాజీ జడ్పీ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి. గాండ్ల కులానికి చెందిన రెస్కో చైర్మన్ చిందిల్ కుమార్ ఉన్నారు. ఇప్పటికే భరత్ కు ఆ రెండు కులాల నుంచి పూర్తి స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోంది. అంతే కాకుండా భరత్ పూర్తిగా నాన్‌లోకల్. నేను పక్కా లోకల్ అంటూ చెప్పుకుంటున్నాడు. అంతేకాకుండా మా తాత ముత్తాతల కాలం నుంచి కుప్పంలోని ఉన్నామంటూ నియోజకవర్గ ప్రజలపై ఆయన ప్రత్యక్ష పరోక్ష తిరుగుబాటు. అయితే వాస్తవంగా ఆయన లిక్కర్ వ్యాపారాలన్నీ హైదరాబాదులోనే నడుస్తున్నాయి. హైదరాబాదులో వ్యాపారం కుప్పంలో రాజకీయం చేయడంతో కుప్పం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. అంతేకాకుండా భరత్ సైన్యం పేరుతో హైదరాబాద్



మిగతా 4లో

# పారదర్శకంగా ఎన్నికలు



అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న కలెక్టర్ సగిలి షణ్మోహన్

- స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి
- జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి
- 495 మంది హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగం పోలింగ్ కు చివరి 48 గం. లలో ప్రచారాలు.. ర్యాలీలు నిషిద్ధం
- 144 సెక్షన్ అమలు : కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్ తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, జిల్లా

మిగతా 2లో

# బాబు ప్రజాగళం సభ జయప్రదం చేయండి

- టిడిపి జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పిలుపు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం సభను జయప్రదం చేయవలసిందిగా టిడిపి జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ జిల్లా టిడిపి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం నగరంలోని స్థానిక టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

మిగతా 4లో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

# సజావుగా పోలింగ్ నిర్వహణకు అందరూ సహకరించాలి



మాట్లాడుతున్న అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్

- పోలింగ్ శాతం పెరిగేందుకు రాజకీయ పార్టీలు సమన్వయం పాటించాలి
- పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం
- రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్, ఎన్నికల అధికారి అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధమైన వివాదాలకు ఆస్కారం లేకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్, 167- తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అధికారి అదితి సింగ్‌లు రాజకీయ ప్రతినిధులను కోరారు. అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు 167-తిరుపతి నియోజకవర్గ

మిగతా 2లో

## మైనార్టీ సీనియర్ నాయకుడు ఇంతియాజ్ వైసీపీలో చేరిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపాలిటీలోని 14వ వార్డు పాత పేటకు చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఇంతియాజ్, ఖాదర్,ఎస్ ఆర్ బాబు, ముసల్లిన్, జాఫర్,ఖదీర్ అక్బర్,చందు, శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా జనరంజిక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ని మరోసారి సీఎంగా గెలిపించుకుందామని ఎమ్మెల్యే వెంకటే గౌడ కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనతా బజార్ అధ్యక్షులు ఆర్‌విఎస్ బోస్, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, కౌన్సిలర్ నాగరాజు, మూర్తి, శ్యామ్ సుందర్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వీల్ చైర్ వివరణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్‌ను వితరణను మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డికి శుక్రవారం ఉదయం 11 గంటలకు వితరణగా అందించారు. ఎన్నికల సమయంలో వృద్ధులకు ఎంతగానో ఈ వీల్చరు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జనార్దన్,పలమనేరు డివిజన్ కార్యదర్శి మనోహర్,సీనియర్ సభ్యులు జగదీష్,ఏసురాజ్, వాసు, రెహీనబి, ప్రసన్న, సల్మా, కైరున్నిసా, యి. సి మెంబర్ కె.ఎం చరణ్, కిషోర్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా... వ్యక్తి దుర్మరణం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పొదలపల్లికి చెందిన వెంక టముని మదనపల్లె నియోజకవర్గంలోని నిమ్మనపల్లి వద్ద ట్రాక్టర్ బోల్తా పడి దుర్మరణం పాలైన విషాదకర సంఘటన శుక్రవారం వేకువజామున చోటు చేసుకుంది. ఘటనపై నిమ్మనపల్లి ఎస్సై లోకేష్ రెడ్డి కథనం మేరకు.. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజక వర్గం చౌడేపల్లి మండలం, పొదలపల్లెకు చెందిన వెంకటముని (45) వాల్మీకిపురంలో ఉన్న తన అత్తగారికి పాడి ఆవుల కోసం వరిగడ్డి లోడు వేసుకుని రాత్రి అన్నమయ్య జిల్లా పీలేరు నియోజక వర్గంలోని, వాల్మీకి పురానికి వచ్చాడు. గడ్డి అన్లోడ్ చేసి వేకుజామున తిరిగి స్వగ్రామానికి ట్రాక్టర్లో వెంకట ముని బయలుదేరాడు. ట్రాక్టర్ మార్గమధ్యంలోని నిమ్మనపల్లి మండలం చింతపర్తి వారిపల్లె వద్ద ఉన్న ప్రభుత్వ స్కూల్ మలుపు వద్ద ట్రాక్టర్ వేగంగా వెళ్లడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కిందపడి వెంకటముని అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఘటన సమా చారం అందుకున్న నిమ్మనపల్లె ఎస్ఐ లోకేష్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.కాగా వెంకటముని మృతి తో పొదలపల్లి లో విషాదఛాయలు అమలుకున్నాయి.

## ద్రౌపతి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహు కాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శిం చుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమలంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** స్థానిక రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు నగరి కోర్టులో పనిచేసే ఏపీపీ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శాంతి ఆమె భర్త రామకృష్ణ వీరి కుమార్తె చంద్రిక పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం పండ్లు స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కళాకారుల కన్నీళ్లు తుడుస్తా

### - ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని కళాకారుల సమస్యలు తనకు తెలుసని వాటిని ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. టిడిపి బీసీ నాయకుడు, వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతిలోని హరికథా, ఓకల్, వయోలిన్, డోలు, నాదస్వరం, తబల కళాకారులు వంద మంది ఆరణి శ్రీనివాసులను ఇంటి వద్ద కలిశారు.ఆయనను శాలువా కప్పి సన్మానించి, ఆయన విజయంలో తాము భాగస్వాములు అవుతామని తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను రుద్రకోటి సదాశివం ఆయనకు వివరించారు. దీనిపై ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం తధ్యమని తాను కళాకారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉమ్మడి కూటమి అభ్యర్థిగా తన విజయానికి కళాకారులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శోభ రాణి,సీతలక్ష్మి, పుష్ప, కోదండరామయ్య, హేమకుమార్, రమణకుమార్, చంద్ర ప్రసాద్, అరుణాచలం, లలిత, కిరణ్ కుమార్, నర్సింగ్, మైథిలి, పావని, జోత్స్న, రమాదేవి, మోహన్, జగదీష్ తదతరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి సంక్షేమం

**గూడూరు, మేజర్ న్యూస్:** ఎన్డీయే కూటమి ప్రభుత్వంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. చిట్టమూరు మండలం రంగనాధపురం పంచాయతీ పిట్టువానిపల్లి



గ్రామంలో శుక్రవారం సాయంత్రం, అలాగే రాత్రి రామాపురం ఎస్టీ, బీసీకాలనీల్లో ఎన్డీఏ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేంద్రం,రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. రైతులు, మహిళలు, యువత అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మే 13 న జరిగే ఎన్నికల్లో తిరుపతి ఎంపీగా జనసేన,సీటీడీపీ బలపరచిన బీజేపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావుకి కమలం గుర్తు పై, గూడూరు ఎంఎల్ఏగా జనసేన, బీజేపీ బలపరచిన టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తు పై వోట్ వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోని క్రాంతి కుమార్, అక్బర్, అల్లిపూడి గోపాల్, పిట్టి రామ్మూర్తి, పుదేటి రాజ, వేణు, వంశీ, ఇమ్రాన్, సాయి,టీడీపీ నాయకులు పిట్టి రవి, పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఎన్డీఏ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యం

### - 27వ డివిజన్లో ఈవీఎంతో బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ సీనియర్ నాయకులు చంద్రబాబు యాదవ్, జయంత్ కుమార్ తెలిపారు. బిజెపి తిరుపతి గంగమ్మ గుడి శక్తి కేంద్ర ఇన్చార్జి గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 27వ డివిజన్ పరిధిలోని వినాయక నగర్, తాత నగర్, పెద్ద కాపు లేఔట్ పరిధిలో బూత్ 77, 82, 83, 85 పరిధిలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులకు వరస సంఖ్య 3 గాజుగ్లాస్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌కి వరస సంఖ్య 4 కమలం గుర్తుకు ఎలా ఓట్లు ఈవీఎం నమూనా ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు. తిరుపతి అసెంబ్లీకి బీజేపీ టీడీపీ బలపరుస్తున్న జనసేన అభ్యర్థి ఆరని శ్రీనివాసులుకు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని తిరుపతి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి వరప్రసాద్ కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కేంద్రంలో మళ్ళీ మోడీ ప్రధాన మంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కళ్యాణి, ప్రసాద్, కామసు బాబు, వాసు, టి సుబ్రహ్మణ్యం చంద్ర బాబు యాదవ్, విద్యా, రమణమ్మ, లక్ష్మి, గౌతమి, ప్రసాద్, ఏవన్ మస్తాన్, రమణప్ప, చంగల్ రాయలు, నాధముని, పీరంబాయి, రహీం భాయ్ పాల్గొన్నారు.

## దళితనాయకులు ఎన్డీఏ కూటమికి ఓటు వేయమనడం చాలా బాధాకరం



**గంగవరం, మేజర్‌న్యూస్:** ఈనెల 13వ తారీకున జరగబోవు పార్లమెంటరీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు దళిత నాయకులు ఓటు వేయమని చెప్పడం చాలా బాధాకరమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరి ఈశ్వరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం పలమనేరు పాత్రికేయుల కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో దళిత నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయమన్నారు. అందుకు కులవివక్ష వెతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరు ఈశ్వరయ్య స్పందిస్తూ బిజెపి అధికారంలోకి వచ్చినాక మనదేశంలో దళితులపైన మహిళల పైన మైనార్టీల పైన విపరీతమైన దాడులు జరుగుతున్నాయి. అలాంటి ఎన్‌డిఏ కూటమికి ఓట్లు వేయమని చెప్పడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పుడిప్పుడే నిలద్రొక్కుకుంటున్న మనకు ప్రభుత్వరంగ సంస్థలు, పరిశ్రమలే మనకు దిక్కు. మన మనుగడ మనకు ముఖ్యం.రాజ్యాంగాన్నే మార్చాలని ప్రయత్నించే బీజేపీని చిత్తుగా ఓడించక పోతే మనకు మనుగడలేదు. మన రాష్ట్రంలో వైస్సార్సీపీ గెలిచినా టీడీపీ , జనసేన పార్టీలు గెలిచినా బీజేపీ గెలిచినట్లె. అందుకే కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, సీపీఐ, సిపిఎం లాంటి లౌకిక పార్టీలతో కలిసి ఇండియా కూటమిగా ఏర్పడి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలోని. అన్ని నియోజకవర్గాలలో ఇండియా కూటమి అభ్యర్థులు పోటీచేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వరంగ సంస్థలను పరిశ్రమలను నిలబెట్టు కోడానికి సహకరించ వలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సమాచారం పబ్లికేషన్ స్టాల్ ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నాలుగో గేటు వద్ద వివిధ ప్రాంతాలు భక్తుల సౌకర్యార్థం సమాచారంకు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం పబ్లికేషన్స్ స్టాల్ ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ డిఇఓ ఏకాంబరం టెంపుల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ టెంపుల్ ఈఈఈ నూకరత్నం. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


దేవస్థానం స్టాల్ ప్రారంభిస్తున్న ఈవో

## ప్రత్యేక అలంకరణలో ద్రౌపతి దేవి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చవట గుంట మహాభారతం ఆలయంలోని శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల సన్నిధిలో ద్రౌపతి దేవిని ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం పూజ సందర్భంగా అమ్మవారికి పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త వేట రాధాకృష్ణారెడ్డి ఏర్పాటులను పర్యవేక్షించారు.

## ఓటరు జర జాగ్రత్త...

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో ఓటర్లు జర జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఓటు అనే రెండు అక్షరాలతో ప్రజాస్వామ్యంలో మంచి పరిపాలన అందించే వ్యక్తులను అందలం ఎక్కించడంలో కీలక పాత్ర ఓటర్లు పోషిస్తున్నారు. ఇటువంటి ప్రాధాన్యత గల ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా ఓటు వేసి మంచి నాయకత్వం గల నాయకులను ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి వివిధ పార్టీ నాయకులు నగదును, మద్యాన్ని ఎరగా చూపించడం ఆనవాయితీ. అటువంటి విధానాలకు ఓటర్లు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన తమ ఓటు హక్కును ప్రజాస్వామ్యానికి ఉపయోగపడే విధంగా వినియోగించు కోవలసిన తరుణం ఆసన్నమైనది. ఇక మిగిలింది పోలింగ్ కు రెండు రోజులే. ఓటరు తమ నిర్ణయంలో తప్పటడుగులు వేస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారవుతారని ప్రతి ఓటరు గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఓటు వేసే ముందు బాగా ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన అవసరం ఓటరుపై ఎంతైనా ఉందని మేధావి వర్గం భావిస్తోంది.



## వీఆర్. ఉమకు డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థిని వి.ఆర్. ఉమకు డాక్టరేట్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. న్యాయ శాస్త్ర విభాగపు ఆచార్యులు ప్రొఫెసర్ డా॥ఎటి.సీతా కుమారి పర్యవేక్షణలో "లా రిలేటింగ్ టు సీనియర్ సిటిజన్స్ ఇన్ ఇండియా – ఇష్యూస్ అండ్ ఛాలెంజ్స్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని ఉమ సమర్పించారు. అందుకు ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వి ఆర్ ఉమాకు పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## మేనిఫెస్టోను చిత్తశుద్ధితో అమలు చేసిన ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి

**- ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి మేరుగ మురళీని గెలిపించండి**



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మేనిఫెస్టోను చిత్తశుద్ధితో 98 శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డేనని ఆ పార్టీ సీనియర్ నాయకులు చింతంరెడ్డి కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత రెండు రోజులుగా చిట్టమూరు మండలం, ఈశ్వరవాక పంచాయితీ లోని గ్రామాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహిం చారు. గురువారం మన్నెమాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.గడపగడపలో ఆయ నను ఆప్యాయంగా పలకరించిన పలువురు వైయస్సార్సీపీకి మద్దతు తెలియజేసి, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ విజయం అందిస్తామని భరోసా ఇచ్చారు. గడపగడపకు సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్సీపి తోనే సాధ్యమన్న కృష్ణమోహన్ రెడ్డి నవరత్నాలు ప్లస్‌తో పేదల బతుకులకు భరోసా ఇవ్వనుందన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, అఖండ విజయం చేకూర్చాలని ఇంటింటికి వెళ్లి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సన్నారెడ్డి జగదీష్ రెడ్డి, సన్నారెడ్డి సుమన్ రెడ్డి, పొన్నేరి వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎన్నికలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎస్.పి మణికంఠ చందోలుతో సంయుక్తంగా జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి అయిందని, 17,741 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఇందులో ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగిన 3,400 మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో 90 శాతం మంది తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి అధికార యంత్రాంగం కృషి చేసిందని తెలిపారు. హెూమ్ ఓటింగ్ కు 566 మంది దరఖాస్తు చేసుకోగా 495 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ సజావుగా సాగడానికి సహకరించిన రాజకీయ పార్టీ లకు కృతజ్ఞతలు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్, సర్వీస్ ఓటింగ్ ప్రక్రియలో ఓటు హక్కు వినియోగించుకున్న వారి పేర్లను 2024 జనవరి 22న విడుదలైన ఓటరు జాబితాలో గుర్తించి జాబితాను అన్నీ ఆర్ఓ కార్యాలయాలకు, పోలింగ్ స్టేషన్‌లకు పంపుతారని, దీనికి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 97 శాతం బూత్ స్లిప్‌లను పంపిణీ చేశామని, ఇంకా ఎవరికైనా బూత్ స్లిప్ లు లేని వారు ఈసిఐ స్పేస్ ఏపిక్ కార్డు నెంబర్‌ను 1950 నెంబర్‌కు ఎస్ఎంఎస్ చేసినట్లయితే ఓటరు పూర్తి వివరాలు ఓటర్ ఫోన్ నెంబర్‌కు వస్తుందని, ఓటరు ఫోన్‌కు వచ్చిన వివరాలతో, ఎన్నికల సంఘం సూచించిన వాటిలో ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తీసుకుని వెళ్ళి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. అవసరం మేరకు పిఓలకు, ఏపిఓలకు క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, రాజకీయ పార్టీల సమక్షంలో ఇప్పటికే ఈవిఎంల ర్యాండమైజేషన్ పూర్తి చేసుకోవడం జరిగిందని, ఈ నెల 12న ఈవిఎంలను బూత్‌ల వారీగా పంపడం జరుగుతుందన్నారు. ఈవిఎం కమిషనింగ్‌లో భాగంగా బ్యాలెట్ పేపర్‌లను సెట్ చేసుకోవడం జరిగిందని, ఈవిఎం కంట్రోల్ యూనిట్‌కు ఏఈవిఎంలు, ఏవివిప్యాట్ అన్నది నిర్ధారించుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 11న ఉ.11.00 గం.లలోపు పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి అవుతుందని, 12వ తేదీ ఉదయం పోలింగ్ సిబ్బందికి కేటాయించిన బూత్‌ల వివరాలను డిస్పాచ్ సెంటర్లలో నోటీస్ బోర్డుల్లో ఉంచుతామన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఉపకరణాలను పోలింగ్ సిబ్బందికి సమకూర్చి 12న మధ్యాహ్నం పోలింగ్ స్టేషన్‌లకు తరలిస్తారన్నారు. ఎన్నికల రోజు ఉ.5. గం.ల నుండి పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, ఉ.5.30 గం.లకు మాక్‌పోల్ నిర్వహణ ఉంటుందని, ఉ.7.00 ల నుండి ఓటింగ్ ప్రారంభించి సా. 6.00 గం.లోపు పోలింగ్ స్టేషన్ చేరుకున్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను కల్పించడం పూర్తి అయ్యిందన్నారు. ఈ నెల 11న సా.6.00 గం.ల నుండి 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎటువంటి ప్రచారాలు, ర్యాలీలు నిర్వహించరాదని, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వంకు మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్‌లు పూర్తిగా మూసి సీల్ వేస్తారన్నారు. చివరి 48 గం.ల సమయంలో తక్కువ మందితో ఇంటింటి ప్రచారానికి అనుమతి ఉందన్నారు. పోలింగ్ సెంటర్ లకు 200 మీటర్ల పరిధిలో ఎటువంటి ప్రచారాలు అనుమతించబడవన్నారు. పలమనేరు, పుంగనూరు, కుప్పంలో పూర్తి స్థాయిలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని ఎన్నికల ఆదేశాలున్నాయని, ఇంటర్ నెట్ సౌకర్యం లేని ప్రదేశాలలో సిసి కామెరాలు లేదా వీడియో కెమెరాను ఏర్పాటు చేస్తామన్నారు. దాదాపుగా రూ.4.70 కోట్ల నగదును సీజ్ చేశారన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, ఆర్ఓ కార్యాలయాల స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలు ఫిర్యాదులకు సి-విజిల్ యాప్‌ను వినియోగించుకోవచ్చునన్నారు. ఓటరు తమ స్వంత వాహనాలను పోలింగ్ స్టేషన్ కాంపౌండ్ వరకు అనుమతించడం జరుగుతుందని, వాహనాలపై ఎటువంటి రాజకీయ గుర్తులు ఉండకూడదన్నారు. జిల్లా ఎస్.పి మాట్లాడుతూ జిల్లాలో పూర్తి భద్రత నడుమ ఎన్నికల ప్రక్రియ నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, భద్రత కొరకు సిఆర్‌పిఎఫ్ బలగాలు, ఇతర రాష్ట్రాల నుండి పోలీస్ సిబ్బంది జిల్లాకు రావడం జరిగినదని, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లను గుర్తించి మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తామని, పూర్తి భద్రతా చర్యలు చేపడతామన్నారు. లా అండ్ ఆర్డర్‌ను అదుపు చేస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయడం జరిగినదని, ఎన్నికల ప్రక్రియలో చివరి 76 గంటలు కీలకంగా భావించి చెక్ పోస్ట్ ల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇంటెలిజన్స్ ద్వారా అక్రమంగా తరలిస్తున్న లిక్కర్‌ను సీజ్ చేశారని, తమ దృష్టికి వచ్చిన ప్రతి కంప్లయింట్‌కు వెంటనే స్పందించి రైడింగ్ నిర్వహించి కేసులు బుక్ చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటు హక్కు లేని ఇతర రాష్ట్రాల వారు వారి రాష్ట్రాలకు తిరిగి వెళ్లిపోవాలని, ఎన్నికల నిర్వహణకు 48 గం.ల ముందు ఎన్నికల ప్రచారం ముగుస్తుండడంతో ప్రచారంలో పాల్గొనడానికి ఇతర జిల్లాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చినా, పక్క గ్రామాల నుండి వచ్చిన వారి కూడా తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోవాలని తెలిపారు. చివరి 48 గం.ల సమయంలో 144 సెక్షన్‌ను అమలు చేస్తామని, లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే కేసులు నమోదు చేయడానికి, కఠిన చర్యలకు ఉపేక్షించమని ప్రజలు సహకరించాలన్నారు. హెూటల్‌ల్లో, ఫంక్షన్ హాల్‌ల్లో అనుమతి లేకుండా ఇతరులు ఉండరాదన్నారు. సమస్యలు సృష్టిస్తున్నట్లు తెలిసినట్టైతే రౌడీ షీటర్లను ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ప్రీవెంటివ్ కస్టడీలోకి తీసుకుంటామన్నారు. బైండ్ ఓవర్ ను బ్రీచ్ చేసిన వారి నుండి దాదాపు రూ.4.50 లక్షలు జరిమానా విధించామన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లకు మళ్ళీ తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్, 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అందరూ సహకరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నికల అధికారి కార్యాలయంలో శుక్రవారం సార్వత్రిక ఎన్నికలు-2024 కు సంబంధించి పోలింగ్ కు ముందు చివరి 72 గంటల ప్రొటోకాల్, ఎన్నికల సన్నద్ధత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, తదితర అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో, ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్, 167- తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ లు మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు తలెత్తితే సంయమనం పాటించాలని అటువంటి సమస్యను తమ దృష్టికి నేరుగా తీసుకురావచ్చన్నారు. పోలింగ్ రోజున తాము అందుబాటులో ఉంటామని ఏమైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం పోలింగ్ తేదికి 48 గంటల ముందు అనగా ఈనెల 11వ తేదీ సాయంత్రం 6.00 గంటల నుంచి ప్రచారం ఆపేయాల్సి వుంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల ప్రవేశ మార్గం నుంచి 200 మీటర్ల పరిధి పైన మాత్రమే తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలని అందులో టేబులు, కుర్చీలకు, ఒక బ్యానరు, ఒక జెండా ఉంచుకునేందుకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఆ ప్రదేశం ఎక్కువమంది గుమ్మిగూడి ఉండకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ఆయా పార్టీల పోలింగ్ ఏజెంట్లు ఉదయం 5 గంటలకే పోలింగ్ కేంద్రానికి చేరుకునేలా రాజకీయ పక్షాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని అందరికి తెలియజేయాలన్నారు. మాక్ ఫోల్ నిర్వహించిన అనంతరం బటన్ తప్పనిసరిగా క్లోజ్ చేసేలా పరిశీలించుకోవాలన్నారు. ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలన్నారు. ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఈనెల 12వ తేదీన ఉదయం 7.00 గంటలకే ఈవిఎంల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ కు సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఉంటుందన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కేంద్ర బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ఆయా అభ్యర్థులకు అనుమతించిన వాహనాల్లో ఆ నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తులు మాత్రమే ప్రయాణం చేయాల్సి వుంటుందని ఈ విషయంలో వారిపేర్లు ముందుగా తమకు తెలియజేయవలసి వుంటుందన్నారు. ఈ సమావేశంలో డెప్యూటీ కమిషనర్ అమరయ్య, డి ఎస్ పి సురేంద్ర నాథ్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎన్నికల డి.టి. జీవన్, పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ప్రభంజనం సృష్టిస్తుంది

**టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ప్రభంజనం సృష్టిస్తుందని, నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అఖండ మెజారిటీతో గెలుపు ఖాయమని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. గత కొన్ని రోజులుగా దివాకర్ రెడ్డి సుడిగాలి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం దివాకర్ రెడ్డి స్వగ్రామంలో బారీ స్థాయిలో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. పెరుమాళ్ళపల్లి వాసులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా మొదట సారి స్వగ్రామంలోకి విచ్చేసిన దివాకర్ రెడ్డికి టీడీపీ నాయకులు, అభిమానులు పెద్దఎత్తున గజమాలలతో ఘనస్వాగతం పలికారు. ప్రతీ ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రజా ప్రభుత్వం ప్రభంజనం సృషిస్తుందని, చంద్రగిరిలో పులివర్తి నాని అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. పది సంవత్సరాలుగా డాలర్స్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎందరికో, ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,మీ అందరి వెలకట్టలేని ప్రేమ అభిమానాలు పొందుతున్నామని, కనుక మీ అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ, బాగా ఆలోచించి మంచి చేసే మన తెలుగుదేశం పార్టీకి మనమంతా ఓట్లు వేసి ప్రధానిగా నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యేగా పులివర్తిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ టిడిపి మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, రఘునాథరెడ్డి, కత్తి సుధా, పెరుమాళ్ళపల్లి ఎంపిటీసీ సభ్యుడు సోమ శేఖర్ రెడ్డి, కిషోర్, నిరంజన్, చంద్రమౌళి, గురు సాకేత్, వివేక్ రెడ్డి, రోహిత్, కత్తి వెంకీ, కుమార్, టిడిపి, జనసేన, భాజాపా మండల నాయకులు పాల్గొన్నారు.

## అయోమయంలో నేదురుమల్లి...

# ఆనందంలో కురుగొండ్ల

(మొదటిపేజీ తరువాయి)

కోటని జనార్దన్ రెడ్డి కుమారుడు, ప్రస్తుత వైసిపి అభ్యర్థి రాంకుమార్ రెడ్డి చేతులరా కూలదోసుకుంటున్నాడు. 2019 ఎన్నికల్లో రాంకుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల సమయంలో రాంకుమార్ రెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేసిన అనుచరులకు ఒక్క మాట కుడా చెప్పకుండా మధ్యలోనే తట్టా బుట్టా సర్దుకుని వెళ్లిపోవడంతో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి అభిమానుల తల కొట్టేసినట్టు అయింది. నేదురుమల్లి అభిమానులకు జరిగిన అవమానాన్ని పక్కనబెట్టి ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో వైసిపి నుంచి రాంకుమార్ రెడ్డిని గెలిపించాలని ఎంత కసిగా పని చేస్తున్నా, రాంకుమార్ రెడ్డి వింత ప్రవర్తన, విచిత్ర పోకడలతో, విసిగి పోతున్నారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు నేదురుమల్లి కుటుంబంతో నడిచిన అనుచరగణం కేవలం రాంకుమార్ రెడ్డి నిర్ణయాలు, తల్లిదండ్రులతో కలిసి రాజకీయాలు చేసిన వారికి కూడా సరైన గౌరవం ఇవ్వకపోవడంతో ఒక్కొక్కరుగా వైసిపి పార్టీని వీడటమే కాకుండా వెంకటగిరి నియోజకవర్గంలో నేదురుమల్లి వాసన కూడా తగలకుండా చేస్తున్నారు.

**కురుగొండ్ల మెజారిటీ పెంచుతున్న రాంకుమార్ రెడ్డి ప్రవర్తన...** ఎవరు ఏమి చెప్పినా వినకపోవడం, తాను చెప్పిందే వినాలి, చేయాలి అనే అహంకారంతో సొంత పార్టీ నాయకులతో వ్యవహరిస్తున్న తీరు ఆయన ప్రత్యర్థి కురుగొండ్ల రామకృష్ణకు బలే కలిసొస్తుంది. పార్టీలోని నాయకులు ఇచ్చే సలహాలు, సూచనలు పట్టించుకోకుండా రాంకుమార్ రెడ్డి సొంతంగా తీసుకుంటున్న నిర్ణయాలు కురుగొండ్ల రామకృష్ణకి కలిసొస్తున్నాయి. జరుగుతున్న పరిణామాలు కాస్తా రేపు జరిగే ఎన్నికల్లో కురుగొండ్ల రామకృష్ణ భారీ మెజారిటీతో గెలిచే అవకాశాలను రాంకుమార్ రెడ్డి స్వయంగా కల్పిస్తున్నారు.

## ఆ "రెండు" కులాలే

# భరత్ ఓటమికి అడ్డంకి

(మొదటిపేజీ తరువాయి)

నుంచి కొంతమంది రౌడీ మూకలను కుప్పానికి రప్పించుకొని నియోజకవర్గంలో అల్లరి మూకలతో అల్లరి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. రోజు రోజుకు కుప్పంలో టీడీపీకీ పెరుగుతున్న ప్రజాదరణతో ఓటర్లను బుజ్జగించేందుకు ఒక్కొక్క బూత్‌కు రోజుకు రూ.30వేలు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు సమాచారం, స్థానికంగా ఉన్న నాయకులు పార్టీ మారకుండా ఉండటానికి రూ.25వేలు. అలాగే వలంటీర్లకు రెండు నెలల జీతం ముందుగానే ఇచ్చి రాజీనామాల నాటకం..! అంతే కాకుండా ఓ మంత్రి ప్రోత్సాహంతో నియోజకవర్గ ఓటర్లకు పెద్ద మొత్తంలో డబ్బులు ముట్టజెప్పి ఓటర్లను ప్రభావితం చేస్తున్నట్లు సమాచారం. దీంతో వారు ఆయన పై తీవ్ర వ్యతిరేకిత చూపుతున్నారని ఆ నియోజకవర్గ ఓటర్లు ప్రజలు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా ఆయన ఆడింది ఆట పాడిందే పాట అన్న చందాన ఆయన నియోజకవర్గంలో పయనిస్తున్నారు. దీంతో పూర్తిస్థాయిలో ఆయనకు నియోజకవర్గ ప్రజల ఓటర్ల నుంచి వ్యతిరేకత ఉందని చెప్పక తప్పదు. అంతేకాకుండా రెడ్డి గాండ్ల ఆ రెండు కులాలు అంటే ఈయనకి పట్టడం లేదు. ఎందుకంటే ఈ రెండు కులాలు ఆయన ఎమ్మెల్యే అభ్యర్థికి పోటీగా నిలబడ్డారు కాబట్టి. ఆయన తండ్రి నుంచి ఇదే తంతు కొనసాగుతుంది. ఓటమిలో మరో కారణంగా అతను కుప్పం నుంచి మొట్టమొదటగా వైకాపా తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగడం. తండ్రి పలు పర్యాయాలు ఓడిపోయిన నేపథ్యంలో ఆయన కుమారుడు భరత్‌కు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతా భావంతో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన సందర్భం. అంతేకానీ భరత్‌కు ఎటువంటి రాజకీయ అనుభవం లేదు. అంతా గొప్పోడు ఏమి కాదు. పదిమందిని కలుపుకొని ముందుకు పోయేవాడు కాదు. ఒంటరి పోరుతో కుప్పంలో ఎదురీదేందుకు సిద్ధమయ్యారు. మొత్తం మీద భరత్‌కు 2024 ఎన్నికలు కలిసి రావని ఆ నియోజకవర్గ ప్రజలు ఓటర్ల నుంచి వినిపిస్తున్న సమాచారం. మరొకటి సీఎం రేసులో ఉన్న మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో నిలబడటమే భరత్‌కు పూర్తిస్థాయిలో ఓటమి జరిగే అవకాశం ఉందని స్పష్టం అవుతుంది. అయితే ఈసారి ఎన్నికల్లో భరత్ ను కుప్పం ప్రజలు ఆదరించి గెలిపిస్తారా...? లేకుంటే చీదరించుకుని ఓడిస్తారా...? అనేది కొద్ది రోజుల్లో తేలనుంది.

# బాబు ప్రజాగళం సభ జయప్రదం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ శనివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం బహిరంగ సభ చిత్తూరు నగరం లోని స్థానిక మెసానికల్ గ్రౌండ్ నందు ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు నగర, నియోజకవర్గ ప్రజలతోపాటు, జిల్లావ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా గళం సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ మీడియా సమావేశంలో తెలుగుదేశం నాయకులు విజయన్ ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే..

**- అబద్ధాలకోరు జగన్ ఓటు అడిగే హక్కు లేదు**
**- విజ్ఞతతో ఆలోచించి కూటమికి ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్ ను కాపాడుకుందాం**
**- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆరోపణ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వారం రోజులుగా జగన్ చెప్పిన అబద్ధాలే చెప్పి యువతను, ప్రజలను మోసం చేస్తున్న అబద్దాలకోరు జగన్ ఓటు అడిగే హక్కు లేదని, రానున్న ఎన్నికల్లో జగన్ కు ఓటు వేస్తే అడుక్కుతినాల్సిందేనని, రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత, ప్రజలు ఆలోచించి ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంచుకోవాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు పిలుపునిచ్చారు. అభివృద్ధి చేసి ఉంటే ఓటు వేయాలని అడుగుతున్న జగన్మోహన్ రెడ్డి ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావో చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువత జీవితాలను నాశనం చేసి మళ్లీ యువతను నమ్మించే ప్రయత్నం చేసే జగన్ కు ఈసారి ఓటు వేస్తే అడుక్కుతినాల్సిందేనని చెప్పా చేతిలో పట్టుకొని వినూత్న రీతిలో ప్రదర్శించి మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్లలో ఉద్యోగం ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చక పోగా ఇప్పుడు కొత్తగా సభలో పెట్టి యువత జీవితాలను మార్చేస్తానని చెప్పిన అబద్ధాలే మళ్లీ చెప్పడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. యువత నిన్ను నమ్ముకుని ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఎంతోమంది ఊరు వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత డ్రగ్స్ కు గంజాయి కి బానిసలై వారి జీవితాలను సర్వనాశనం చేసుకున్నారన్నారు. ఇప్పుడు తగుతున్న అమ్మా నన్ను వచ్చి రాష్ట్రం అభివృద్ధి పైపు నడుస్తుందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమమైన తీసుకొచ్చావా అని, మీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన పరిశ్రమ పేరు చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. ఓట్ల కోసం అబద్ధాలు చెప్పే నువ్వు ప్రజలకు యువతకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా వచ్చేశారు. వైసిపి మంత్రులు కమిషన్లకు కక్కుర్తి పడి ఉన్న పరిశ్రమలను తరిమేసారని, అమర్ రాజా లాంటి పెద్ద సంస్థను రాష్ట్రం నుంచి వెళ్లిపోవడానికి కారణం మీ మంత్రులు ఎమ్మెల్యేలు కాదా అని ప్రశ్నించారు. రిలయన్స్ లాంటి పెద్ద సంస్థ కూడా నిలబెట్టుకోలేకపోయారని, చంద్రబాబు కృషితో తెచ్చిన అనేక పరిశ్రమలు కమిషన్ల పేరుతో వేధించి పక్క రాష్ట్రాలకు తరలిపోయే అన్నారు. ఇదేనా జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఇదేనా వృద్ధిరేటు అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి పట్టిన దరిద్రం జగన్మోహన్ రెడ్డి అని, ఇటువంటి ముఖ్యమంత్రిని గతంలో భవిష్యత్తులో ఎన్నడు చూడబోమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల 35 వేల పోస్టులు భర్తీ చేస్తానని, మెగా డీఎస్సీ ని నిర్వహించి ఉద్యోగ అవకాశము కల్పిస్తానని ఒక్క ఉద్యోగం కూడా లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగుల గొంతు కోసే ముఖ్యమంత్రిగా జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారని, ఎపిలో గంజాయి, మత్తు పదార్థాలు యదేచ్ఛగా అమ్ముతూ యువతను గంజాయికి బానిసలు చేసి దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశంలోనే గంజాయికి అగ్రస్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. టిడిపి హయంలో కొనసాగుతున్న ఫీజు రీయింబర్స్మెంట్ నిలుపుదల చేసి విద్యా దీవెనలతో లక్షలమంది విద్యార్థులను ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో 8 లక్షల మంది విద్యార్థులు కళాశాలలకు ఫీజులు చెల్లించక సర్టిఫికెట్లు సైతం తీసుకోలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పేదలకు అండగా నిలుస్తూ విదేశాలలో ఉన్నత చదువులు అభ్యసించడానికి అవకాశం కల్పిస్తే, జగన్మోహన్ రెడ్డి విదేశీ విద్యను రద్దు చేయడం సిగ్గుమాలిన చర్యన్నారు. తిరుపతిలో యువనేత అని చెప్పుకుంటున్న అవినీతి అభినయ రెడ్డి తిరుపతికి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తిరుపతికి ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశం కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు వచ్చిన కమిషన్లు చెల్లించలేక అనేక కంపెనీలు వెనక్కి వెళ్ళినాయని, దీనిమీద ఎందుకు స్పందించలేదో స్మార్ట్ అభినయ్ రెడ్డి డూప్లికేట్ చైనా పిసా అన్నారు. జగన్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 20లక్షల ఉద్యోగాలు, 3వేల నిరుద్యోగ భృతి ఇచ్చే చంద్రబాబు నాయుడుకు ప్రజలు అండగా నిలిచి విజ్ఞతతో ఆలోచించి కూటమికి ఓటు వేసి మన భవిష్యత్తును రాష్ట్రాన్ని కాపాడుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్పి శ్రీనివాసులు, అధికార ప్రతినిధి తోట వాసుదేవ్, శ్రీనివాస్ యాదవ్, రఫీ, శ్రీరామ్ బాబి, గోపి, శివ, సంతోష్, సంపత్, సంజయ్ పాల్గొన్నారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు

**- గూడూరు డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి**



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఈనెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో ఓటర్లను ఎవరైనా భయపెట్టిన ప్రలోభ పెట్టిన వారిపై చట ట్రప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని సబ్‌డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా బందోబస్తు చర్యలు తీసుకున్నామని రాజకీయ పార్టీలు శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత ఏటువంటి ప్రచారాలుచేయకూడదని తెలిపారు. పోలింగ్ రోజున దొంగ ఓట్లు వేసిన ఓటర్లను ప్రలోభ పెట్టిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కొరకు అదనపు పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోనే బలిజలకు అభివృద్ధి సాధ్యం

**- బలిజ సంఘం నాయకులు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బలిజ కులస్తుల అభివృద్ధి టీడీపీ లోనే సాధ్యమని బలిజ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్ర వారం నగరం లోని స్థానిక బివి.రెడ్డి కాలనీ నందు గల ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గరాజల జగన్ మోహన్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు ఓ యం రామదాసు ఇతర బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో బలిజలు, కాపు, తెల్లగ సామాజిక వర్గాలను బలి పశువులు చేశారని, టీడీపీ లో బలిజకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని తెలిపారు. కాగా తెలుగుదేశం పార్టీ హయాంలో బలిజలకు కేటాయించిన 4 శాతం రిజర్వేషన్ ను జగన్ రద్దు చేశారన్నారు. తాను అధికారంలోకి వస్తే బలిజల సంక్షేమానికి 10వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే విస్మరించారని మండిపడ్డారు. చిత్తూరు జిల్లాలో కాపు భవన్‌కు గత ప్రభుత్వంలో నిధులు కేటాయించిందని, పనులు పూర్తి చేయకుండా అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కాపు భవన్ నిర్మాణపు పనులు ఆపేసిందన్నారు. 72 నియోజక వర్గాల్లో 50 లక్షల పైగా బలిజ ఓటర్లు ఉన్నారని, ఒక్క ఎమ్మెల్యే ఎంపీ సీటు కూడా బలిజలకు కేటాయించలేదని విమర్శించారు. చిత్తూరు నియోజకవర్గం నుండి ఏఎస్ మనోహర్, డీకే ఆదికేశవులు నాయుడు, డిఏ సత్యప్రభ, కటారి హేమలతలకు రాజకీయాల్లో సామాజిక స్థానం కల్పించి వారికి పదవులు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనిని కొనియాడారు. చిత్తూరు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్తో బలిజల అభివృద్ధికి సమచిత స్థానం లభిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి బలిజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. టిడిపి సీనియర్ నేత ఆరని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడులు కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాల అభివృద్ధి సంక్షేమానికి కాపు కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించారని చెప్పారు. చెత్తకు పన్ను విధించిన చెత్త సీఎం జగన్మోహన్ రెడ్డి, ఉద్యోగులు విద్యార్థులు ఉసురుపోసుకున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో బలిజల సత్తా చాటుతామని చెప్పారు. చిత్తూరు నియోజకవర్గంలో గురజాల జగన్మోహన్ భారీ మెజారిటీతో గెలుస్తారని భీమా వ్యక్తం చేశారు. బలిజలకు అన్యాయం జరిగిందని అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బలిజల సంక్షేమం కోసం రాష్ట్రంలో ఉమ్మడి పార్టీలు అధికారంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపునాడు సంఘం ప్రధాన కార్యదర్శి తులసీరామ్, జాతీయ కాపునాడు ప్రధాన కార్యదర్శి ఎల్ నరసింహులు, టిడిపి సీనియర్ నాయకులు ఎంవీ చలపతి, బలిజ సంఘం నేతలు గ్రానైట్ రామచంద్ర, దాము, విశ్వనాథ్, హేమాద్రి, సంతోష్, భాను, పాపయ్య, బాల హరి, మూర్తిలు పాల్గొన్నారు.

# ఆటోనగర్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

**- జీవో నెంబర్ 5 రద్దు చేయించే బాధ్యత ఎన్డీఏ కూటమిదే**

**- యస్‌వి ఆటోనగర్ కార్మిక సభ్యుల ఆత్మీయ సమావేశంలో ఆరణి శ్రీనివాసులు వెల్లడి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సుదీర్ఘకాలంగా ఆటోనగర్ లోని కార్మికులు సమస్యలతో సతమవుతూ వస్తున్నారని, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలు పరిష్కరించి జీవో నెంబర్ 5ను రద్దు చేసే బాధ్యత తను తీసుకుంటానని ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. శుక్రవారం టిడిపి పార్లమెంటు కార్యాలయంలో ఆటోనగర్లోని కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆరణి శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. ఆటోనగర్‌లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి నూతనంగా కాలువలు రోడ్ల నిర్మాణం చేపట్టి శాశ్వత నీటి సమస్య పరిష్కారా నికి మొదట ప్రాధాన్య ఇస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తిరుపతి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని తిరుపతి పవిత్రతను కాపాడాలని అరణి విజ్ఞప్తి చేశారు. ఆటోనగర్ కార్మికులు రెండు చేతులు పైకెత్తి సంపూర్ణ మద్దతు తెలియజేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఆటోనగర్ కార్మికులకు కార్యనిర్వ హకులు సరిత నాగరాజుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఏ మోహన్, సినీ నిర్మాత ఎయం రత్నం, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, పొనగంటి భాస్కర్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కీర్తన, శిరీష, సింధుజ, కృష్ణయాదవ్, రామ్ యాదవ్ పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించింది టీడీపీనే

**టీడీపీ లీగల్ సెల్ నేతలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణంలో తెలుగుదేశం పార్టీ హాయంలోనే దీర్ఘకాలిక సదుపాయాలను, మౌలిక వసతులను ఏర్పాటు చేశామని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమిదలపాటి దినకర్ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి పట్టణంలో అంతా అభివృద్ధి మేమే చేశామని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి న్యాయస్థానాల సముదాయాల దుస్థితిని వివరించి వాటి స్థానంలో కొత్త భవనాలను నిర్మించాలని సూచించినా పట్టించుకోలేదని, తిరుపతి న్యాయస్థానాలకు కొత్త సముదాయాన్ని నిర్మించుకోవడానికి కోరుకున్న స్థలాన్ని ఫైవ్ స్టార్ హోటల్ కి ఎన్ని ముడుపులు తీసుకొని కేటాయించారో చెప్పాలన్నారు. తిరుపతి నగర ప్రజలు తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిని ఎప్పుడో డిసైడ్ చేశారని, ఇప్పటికైనా హుందాగా వ్యవహరించి అబద్దాలను చెప్పడం మానుకోవాలన్నారు. తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్లు వైసిపి పార్టీకి సంబంధించిన వారి భూముల వైపు మళ్ళించి వేసుకున్నారన్నారు. లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల ఆస్తులకు ముప్పు ఉందన్నారు. కొంతమంది అవగాహన లేనివారు ఈ చట్టం మంచిదని చెప్పడం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో లీగల్ సెల్ జిల్లా నాయకులు మనోహర్, శాలివాహన సంఘం నాయకులు ఆముదాల తులసీదాస్ పాల్గొన్నారు.

# వైసీపీలో తగిన గుర్తింపు లేదు



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పనిచేసిన మాకు ఎన్నికల్లో ఎటువంటి బాధ్యతలు ఇవ్వకుండా పక్కన పెట్టారని అందువల్ల ఎన్నికలకు దూరంగా ఉన్నామని పట్టణ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా నా వంతు సహాయం అందిస్తామని గూడూరు పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోడూరు కల్పలత నాయకులు మీరా రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోడూరు కల్పలత నివాసంలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ ఎంతో నమ్మకంతో నన్ను ఇండిపెండెంట్ మున్సి పల్ చైర్‌పర్సన్‌గా అత్యధిక మెజారిటీతో గెలిపిం చారని వారి రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. వైసిపి పార్టీ స్థాపించిన నాటి నుండి నేను, నా భర్త నిస్వార్థంగా సేవలు అందిస్తున్నామని అయితే ఎన్నికల్లో కొంత మంది స్వార్థపరులు మమ్మల్ని పార్టీకి దూరం చేశారని పేర్కొన్నారు. అందువల్ల ప్రజల వద్దకు రాలేకపోయామన్నారు. నాయకులు మీరా రెడ్డి మాట్లాడుతూ పార్టీ పెద్ద నాయకులు సూచించిన మాకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని పదవుల కోసం వ్యాపారాల కోసం పార్టీ మారే సంస్కృతి మాకు లేదన్నారు.

## గురజాల జగన్మోహన్‌ను గెలిపించండి : బి.ఆర్ సిరాజ్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నలుగురికి మంచి చేసే నాయకులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలని, విజన్ ఉన్న నాయకుడు, వివాదరహితుడు, కుల మత భేదాలు లేకుండా ప్రజా సేవతో చిత్తూరు ప్రజలకు చేరువైన గురజాల జగన్ మోహన్‌కి ఓటు వేయాలని ప్రముఖ వ్యాఖ్యాత బి.ఆర్.సిరాజ్ అన్నారు. స్థానిక బీవీ. రెడ్డి కాలనీలో గురజాల జగన్మోహన్ స్వగృహంలో ఆయనను కలిసి మద్దతు తెలియచేసారు. స్వచ్ఛమైన మనస్సుతో చిత్తూరు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న గురజాల జగన్మోహన్‌ను బలపరిచి దశాబ్ధాలుగా చిత్తూరుని పీడిస్తున్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గురజాల జగన్ మోహన్ "హాలల్" లాంటి వ్యక్తని, "హరాం" సంపాదనతో ప్రజలను బెదిరిస్తున్న వ్యక్తులను నమ్మి మోసపోవద్దని మైనారిటీలకు విన్నవించారు.

## ఇన్ స్టా ఫిజిక్స్ పరీక్షల పుస్తకం ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఐఐటీ, నీట్ అడ్వాన్స్, మెయిన్స్ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఇన్ స్టా ఫిజిక్స్ ప్రత్యేక పరీక్షల పుస్తకాన్ని ఎస్వీ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగ ప్రొఫెసర్ బి.దేవ ప్రసాద్ రాజు శుక్రవారం ఆవిష్కరించారు. ప్రొఫెసర్ దేవ ప్రసాద్ రాజు మాట్లాడుతూ ఫిజిక్స్‌కు సంబంధించిన అత్యంత క్లిష్టమైన అంశాలు ఈ పుస్తకం అత్యంత వివరణాత్మకంగా తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు. పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఫిజిక్స్ నిపుణులు ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ పుస్తకం చదివితే ఫిజిక్స్‌కు సంబంధించినటువంటి సమగ్ర అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కుసుమ హరనాథ్, ప్రొఫెసర్ కుమారస్వామి, ప్రొఫెసర్ ఉమామహేశ్వర రెడ్డి, డాక్టర్ విజయ శేఖర్ పాల్గొన్నారు.

## శ్రీశక్తి పీఠంలో స్వర్ణ కుబేర స్వామికి ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అక్షయ తృతీయను పురస్కరించుకుని శ్రీశక్తి పీఠంలో శుక్రవారం స్వర్ణ కుబేర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్ర మహేశ్వరి శ్రీ రమ్యానంద భారతి వెయ్యి పద్మాలతో అభిషేకం నిర్వహించారు. మంత్ర మహేశ్వరి రమ్యానంద భారతి స్వాముల వారికి వివిధ రకాల సుకంద ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పలు రకాల సుగంధ భరిత పుష్పాలు, వెయ్యి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి భక్తులు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే విమర్శలు : మునిరామయ్య



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో వైసీపీకి ఓటమి భయంతోనే కూటమి అభ్యర్థిపై విమర్శలు చేస్తున్నారని తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ డైరెక్టర్ మునిరామయ్య ధ్వజమెత్తారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం 17వ వార్డులో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం 158, 159, 160, బూత్ పరిదిలోని యల్లప రెడ్డి క్వార్టర్స్, రైల్వే రోడ్, గోపాల్ రాజ్ కాలనీ, పలని థియేటర్ ప్రాంతలలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులుకి గ్లాస్ గుర్తుకు వరుస నెంబర్ 3పై బీజేపీ ఎంపీ అభ్యర్థి వి.వరప్రసాద్‌కి కమలం గుర్తుకి వరుస నెంబర్ 4పైకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముని, జయ, చిన్నబ్బా, మల్లీశ్వరి, సంపత్ నీలిమ, సింధుజ, బాలాజీ, మహేంద్ర, దేశమ్మ, సునీత, పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకు నాయకుల బ్రాహ్మరథం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం డిప్యూటీ సీఎం కలత్తూరు నారాయణస్వామికి ఓటర్లు, నాయకులు బ్రాహ్మ రథం పట్టారు. కార్వేటినగరం మండలంలో శుక్రవారం ఆర్కె విబి పేట పంచాయతీలో వైకాపా గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి మద్దతుగా నారాయణస్వామి పాల్గొన్నారు. ప్రతి ఒక ఇంటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకి ఓటేయలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ లతా బాలాజీ, సర్పంచి దివ్య, మాజీ జడ్పీటిసి దేవకి లోకనాథ్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలను నమ్మించి ఓట్లు దండుకుంటున్న భూమన కుటుంబం

### 26వ డివిజన్‌లో ముస్లింలు ఆవేదన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత ఎన్నికలలో భూమన కుటుంబం ముస్లింలను నమ్మించి ఓట్లు దండుకొని మోసం చేసి అవమానించారని ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కుమారుడు ఆరణి మధన్ వద్ద ముస్లిం సోదరులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో 26వ డివిజన్ పరిధిలో జబ్బర్ లేఅవుట్, నవాబుపేట ప్రాంతాలలో ఆరణి గెలుపు కోసం ముస్లింలు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కుమారుడు ఆరణి మధన్ హాజరు కాగా తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్, క్లస్టర్ ఇంచార్జి పులిగోరు మురళీకృష్ణారెడ్డి సమక్షంలో 150 మంది ముస్లింలకు ఈవీఎం నమూనా చూపుతూ వరుస నెంబర్ 3గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేసారని మహబూబ్ బాషా మండిపడ్డారు. ముస్లింలను అవమానించిన భూమన కరుణాకర్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డికి 13వ తేదీ సోమవారం జరుగునున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులకు, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు ఎస్‌విఎ వెంకటేష్, గెంజి సుధాకర్ రెడ్డి, మని, ముస్లిం మైనార్టీలు హర్షద్, అగ్బర్, అబ్దుల్ మున్న, అశృదిన్, ముబారక, అబ్దుల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ బాబు**



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దెయ్యాల రమేష్ బాబు అన్నారు. కార్వేటినగరం మండలం పాదిరి కుప్పం పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కూలీలకు రోజుకు 400, రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ కింద అందజేస్తామన్నారు. ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇండ్లు నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు దినకర్ బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి, పోచారెడ్డి శివారెడ్డి, యుగంధ రాజు స్థానిక సర్పంచ్ దొరస్వామి, గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో విజయం మనదే

**- తిమ్మా నాయుడు పాలెంకు చెందిన 15 కుటుంబాలు వైసీపీలో చేరిక**

**- తెలుగుదేశం పార్టీకి ఎదురుగాలి**

**- వైయస్సార్సీపి సీనియర్ నాయకులు యరటపల్లి మధుసూదన్ రెడ్డి**

**కోట, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో విజయం మనదే.. ప్రతిపక్ష పార్టీ టిడిపి నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా వైయస్సార్సీపి విజయాన్ని ఆపడం అసాధ్యమని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు యరటపల్లి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోట మండలం తిమ్మనాయుడుపాలెం టిడిపికి చెందిన 15 కుటుంబాలు వైయస్సార్సీపి సీనియర్ నాయకులు యరటపల్లి మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. యరటపల్లి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపి గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలన్నారు. గూడూరు నియోజకవర్గ అభ్యర్థి మేరీగ మురళీధర్, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, పలగాటి వంశీకృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, మస్తాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లోని అవినీతిని సీబీసీఐడీ దృష్టికి తీసుకెళ్తాం

### చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో జరుగుతున్న అవినీతి అక్రమలను సిబిసిఐడి దృష్టికి తీసుకెళ్తామని చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ నాయకులు క్రికెట్ విజయ్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అవినీతి అక్రమాలు క్రీడాకారుల నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, బిసిసిఐ నుంచి వచ్చే నిధులు రాజకీయ నాయకుల వారి సొంత కార్యక్రమాలుకు ఉపయోగించు కుంటున్నారని విమర్శించారు. దీనిపైన ఎప్పటికప్పుడు హైకోర్టులో కేసులు కూడా వేసేమని తెలిపారు. ఎన్నికలు లేకుండా ఏకగ్రీవం చేస్తూ 33 మందితో ఎన్నికలు జరిగినట్లు చూపించారని, ఇది బైలాకు అనుగుణంగా లేదన్నారు. టర్మ్ అయిన తర్వాత ఎన్నికలు జరిపారని ప్రశ్నించినందుకు కేసులు వేశారని వాపోయారు. బీసీసీఐ క్యాలెండర్ ప్రకారం లేని ఉద్యోగులు చూపించి లక్షల నిధులు దుర్వినియోగం చేశారని తెలిపారు. అలాగే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో కోట్లు తినేశారని విమర్శించారు. దీనిపైన సిబిసిఐడికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## కుమ్మర కుటుంబంపై దాడి దారుణం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం భీమవరం గ్రామంలో నివాసముంటున్న కుమ్మర సామాజిక వర్గానికి చెందిన సచివాలయ ఉద్యోగి కిరణ్ ఇంటిపై అధికార వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఇవ్వలేదన్న కారణంగా ఇంటిపై దాడి చేసి ఆస్తి నష్టం కలిగించారని, ఈ ఘటనపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి పార్లమెంటు బీసీ శాలివాహన సాధికార సమితి అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. వైసిపి హాయంలో వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలపై దాడులు తీవ్రమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న కూటమి ప్రభుత్వంలో దాడులకు తెగబడిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## రాష్ట్రంలో సుపరిపాలన సాగాలంటే.. జగన్ వైపు నడవాలి

**గంగవరం, మేజర్‌న్యూస్:** మే 13న జరగబోవు ఎన్నికల్లో పలమనేరు ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి



వెంకటే గౌడను అలాగే ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను అఖండ మెజార్టీతో గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుంటే మళ్లి రాష్ట్రం సుపరిపాలన వైపు నడుస్తుందని వైసీపీ నాయకుడు సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. శుక్రవారం కలగటూరు పంచాయతీలో ఎంపీటీసీ భారతి మహేష్ ఆధ్వర్యంలో ఆయన విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఎన్నడూ చూడని అభివృద్ధిని ఈ ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సంక్షేమ పథకాలతో అభివృద్ధిని చూసామన్నారు. సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అందుకే మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రం ను సుపరిపాలన వైపు నడిపిస్తరన్నారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులు పంచాయతీ కన్వీనర్ నల్లపరెడ్డి, జమీర్ బాషా, ఖాదర్ మధిన్, ఎటిఎం నాగరాజు,బాబురెడ్డి, మురళి రెడ్డి, ఆనందబాబు, సుమంత్, కిషోర్ కుమార్ రెడ్డి, నారాయణ, చరణ్, నరసింహులు,రమేష్, రెహమాన్, శివనాగేంద్ర, నాగరాజు, గోపాల్, పరంధా మయ్య, నియాజ్, రహమతుల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధికోసమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజల ఆస్తుల సంరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు సవరణలు చేసి అమలు చేయాలని ప్రభుత్వం భావించిన కూడా తెలుగు దేశం పార్టీ తన రాజకీయ లబ్ధి కోసం యాక్ట్‌పై దుష్ప్రచారం కల్పించడం బాధాకరమని వైసిపి లీగల్‌సెల్ రాష్ట్ర నాయకులు నరహరిరెడ్డి అన్నారు. శుక్రవారం



ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల ఆస్తుల రక్షణ కోసం నేషనల్ ల్యాండ్ రికార్డ్ మోడ్రనైజేషన్‌లో భాగంగా ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చిందన్నారు. 2022లో అసెంబ్లీలో ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఈ యాక్ట్ చాలా అద్భుతమైనదని, ఇప్పట్లో ఈ చట్టం రావడం శుభ పరిణామం అని కూడా అన్నారని గుర్తు చేశారు. నేడు ఎన్నికల్లో రాజకీయ స్వలాభం కోసం ఈ యాక్టుపై ఈ విధంగా మాటలతోనే కాకుండా పత్రికలలో ప్రకటనలు ఇచ్చి మరి ప్రజలను అయోమయానికి గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలు భావితరాల ప్రజల కోసం రూపొందించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై దుష్ప్రచా రాన్ని ఆపాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో లీగల్ సెల్ నాయకులు చంద్ర్రశేఖర్ రెడ్డి, మోహన్ కుమార్ రెడ్డి, దొరబాబు, విజయకుమార్, రాజారెడ్డి పాల్గొన్నారు.

## రోజా వెంట స్మగ్లర్లు ఉన్నారు : భానుప్రకాష్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆర్కే రోజా వెంట ఎర్రచందనం స్మగ్లర్లు ప్రజా ప్రతినిధుల ముసుగులో ఉన్నారని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఆరోపించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలు సీఎం జగన్ పుత్తూరుకు ఎందుకు వచ్చారో స్థానిక ప్రజలకు అర్థం కాలేదు అన్నారు. నగిరి నియోజకవర్గ ప్రజలకు సీఎం జగన్ నాడు గాలేరు నగిరి సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తి చేసి ఓట్లు అడుగుతానని, చేనేత కార్మికులకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందిస్తానని హామీలు వల్లించి ఏ ఒక్క హామీ నిలబెట్టుకోకుండా నగిరి నియోజక వర్గంలో ఎలా ఓట్లు



అడుగుతున్నారని ప్రశ్నించారు. శుక్ర వారం సీఎం జగన్ రోజా ఓటమిని ప్రత్యక్షంగా చూశారన్నారు. కనీసం వెయ్యి మందితో కూడా సీఎం సభ జరిపించుకోలేని పరిస్థితి సీఎం పర్యటనలో కనిపించిందన్నారు. నగిరి ప్రజలు ఎప్పుడో ఆర్కే రోజా ఓటమిని నిర్ణయించారని, తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాత నగిరి ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ఆర్కే రోజా నగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదు కానీ ఆమె మాత్రం ఆర్థికంగా బలపడ్డారని, ఒకప్పుడు అద్దెలు చెల్లించడానికి ఇబ్బందులు పడ్డ రోజా నేడు ఆమె కుమారుడు సరదా పడితే కోటి 20 లక్షల వెచ్చించి బెంజ్ కారు కొనే స్థాయికి ఎదిగిందన్నారు. పదేళ్లలో ఎటువంటి అభివృద్ధి రోజా నియోజకవర్గానికి చేయలేదని, ఏమి అభివృద్ధి సాధించారో ప్రజలకు వివరించకుండా ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.

## టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో పలు మండలాల్లో వైకాపా మద్దతుదారులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఎన్నికలు రెండు రోజులు ఉన్నప్పటికీ కూడా వలసలు కొనసాగుతున్నాయి.



**నెరబైలు నుంచి వలసలు..** యర్రావారి పాలెం మండలం, నేరబైలు పంచాయతీ వలసలు కొనసాగుతున్నాయి. తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో వైసీపీ వార్డ్ మెంబర్లు జమ్ముగులం రమణ, కాసర్ల రఘునాథ లు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.

**తిరుపతి రూరల్‌లో...** తిరుపతిరూరల్ మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ ముఖ్య నేతలంతా వరుసగా తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్‌లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో ఆవిలాల పంచాయతీకి చెందిన ఎక్స్ జెడ్పిటిసి సుభాషిని, మాజీ ఎంపీసీ కె.సుధాకర్, శంకరయ్య, గంగయ్య, నిఖిల్, మహేష్, ముని కేశవులు, పురుషోత్తం, కె.విజయ్, శీను ఆచారి, పృధ్వీ, కాటయ్య, నాగభూషణం, తేజ, కిరణ్, సుబ్బులయ్య, రామచంద్రయ్య, హేమంత్, ఏ.రవి, ఇతిహాస్, రవి, మోహిత్ సాయి తెలుగుదేశం పార్టీలో చేరారు.

**యర్రావారిపాళంలో..** మండలంకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తెలుగుదేశం పార్టీలోకి క్యూ కడుతున్నారు. 5 పంచాయితీలకు చెందిన నేతలు తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్‌లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

యలమంద పంచాయతీ మక్కరవాండ్లపల్లికి చెందిన సిద్ధరామయ్య, జయరామయ్య, కృష్ణయ్య, రమణయ్య, రెడ్డప్ప, సుబ్రహ్మణ్యం, నాగవర్ధన్, వినీత్ కుమార్, రమణయ్య, గిరిబాబు, మర్రిమాకులపల్లికి చెందిన వేణు, రాజశేఖర్‌లు, బోడెవాండ్లపల్లి పంచాయతీ బస్టాండ్‌కు చెందిన రమణయ్య, వెంకటేష్ మొదరమిట్టకి చెందిన మణి జట్టి హరిజనవాడకి చెందిన మొగిలి రమణయ్య, శేఖర్ బాబు, ఈశ్వరయ్య, సుబ్బరామయ్యలు, ఉదయ మాణిక్యం పంచాయతీ నగిరి హరిజనవాడకు చెందిన మహేంద్ర, నాగార్జున, రాములు, భాను, అభిషేక్, గణేష్‌లు, నెరబైలు పంచాయితీ బెల్లం వారి పల్లికి చెందిన మధుబాబు, వాలంటీ రాజేష్, పృథ్వీలు, కూరపర్తివారి పల్లి పంచాయతీ కుమ్మంపల్లికి చెందిన వెంకటరామయ్య, వెంకటముని, సుబ్రమణ్యం, చంద్రబాబు, మునిసిద్ధులు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

**వల్లివేడులో 30 కుటుంబాలు చేరిక...**

పాకాల మండలం, వల్లివేడు పంచాయితీ వైసీపీ కంచుకోట.. కరుడుగట్టిన వైసీపీ నేతలు ఆ పార్టీపై విశ్వాసం, నమ్మకాన్ని కోల్పోయారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్‌లోని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో వల్లివేడుకు చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. కొత్తగా చేరుతున్న వారితో పార్టీకి బలం చేకూరుతుందని పులివర్తి నాని అన్నారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని వల్లివేడును కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. కుటుంబ సభ్యుడుగా అండగా ఉంటానని వారికి పులివర్తి నాని భరోసా ఇచ్చారు. ఈసారి ఖచ్చితంగా పంచాయితీలో మెజార్టీ తీసుకువస్తామని పార్టీలో కొత్తగా చేరిన వారు ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో వి.సతీష్ రెడ్డి, కె.శ్రీధర్ రెడ్డి, కె.మహేష్ రెడ్డి, వి.పురుషోత్తం రెడ్డి, కె.శివా రెడ్డి, సి.డిల్లి ప్రసాద్ రెడ్డి, యస్.జయప్రకాష్, యస్.మోహన్, పి.కిరణ్ కుమార్, టి.ప్రకాష్ బాబు, టి.జిత్తు, టి.హరి బాబు, ఎ.జ్యోతీష్, జి.రెడ్డి ప్రసాద్, ఎ.సాయి, ఎ.కృష్ణమూర్తి, పి.అఖిల్ బాబు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



## జనసేనలో భారీ చేరికలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైసీపీలో కొనసాగిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్, దొడ్డారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సమక్షంలో శనివారం జనసేన పార్టీలో చేరారు. ఇటీవల జనసేన పార్టీలో చేరిన నెలవాయి మురళీకృష్ణ సహకారంతో శ్రీనివాసరెడ్డి తన కుటుంబ సభ్యులు, అనుచర వర్గంతో కలిసి జనసేన పార్టీలో చేరారు. వీరికి ఆరణి శ్రీనివాసులు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ పార్టీలో క్యాడర్ కు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, అందుకే జనసేన పార్టీలో చేరానని శ్రీనివాసులరెడ్డి తెలిపారు. దొడ్డారెడ్డి మహేందర్ రెడ్డి, సి.కె రవి, మురళీ, వెంకటేష్ రాయల్, బాలు, మునిరెడ్డి, కృష్ణ, రామకృష్ణ రెడ్డి, సురేష్ రెడ్డి, పి.మునికృష్ణ, బి.విష్ణు వర్ధన్, పృథ్వీరెడ్డి, నవీన్ రెడ్డి, రమేష్ రెడ్డి, కేశవ రెడ్డి దొడ్డారెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఆరణి శ్రీనివాసులు గెలుపుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.



## ఆరణి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

**- టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి ఇంటింటా ప్రచారం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం ఆయన కుమార్తె శ్రీలతతో కలసి తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ టిడిపి నాయకులు పి భువన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోశుక్రవారం ఎంఆర్‌పల్లి, 16వ డివిజన్ పరిధిలోని ఎస్బిఐ కాలనీ యాదవ కాలనీ దాసరి మఠం ప్రాంతాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు వరుస నెంబర్ 3 గాజు గ్లాసు గుర్తుకు, ఎంపీ అభ్యర్థి వం ప్రసాద్ కమలం గుర్తులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను గెలిపించుకుంటే అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఐదేళ్లలో తిరుపతిలో భూకబ్జాలు రౌడీయిజం భూదందాలు, హత్యలు గంజాయి ముఠాలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. వాటన్నిటిని కట్టడి చేయాలంటే ఎన్డీఏ కూటమి ఏ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుందామని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. తిరుపతి పవిత్రతను మరింత కాపాడుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ప్రచారంలో టిడిపి నాయకులు బిజె.కృష్ణ యాదవ్, ఆనంద్ బాబు యాదవ్ రమేష్ యాదవ్, కుమార్ రెడ్డి, పెద్దబాబు, సురేష్ రెడ్డి, మహేష్, హేమలత మునస్వామి, భారతి, పార్వతి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్

### ఈవీఎం, స్ట్రాంగ్ రూములకు

## కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయండి

– జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎస్‌విసెట్‌లో ఈవీఎం స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎస్ వి సెట్ శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల నందు ఈవీఎం స్ట్రాంగ్ రూములను, రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను అధికారులతో కలిసి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరచడానికి అవసరమైన అన్ని చర్యలు పూర్తి చేయాలన్నారు. ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రంల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. కళా శాలలోకి ప్రవేశించే మార్గాలు, వాహనాల పార్కింగ్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పటిష్టమైన బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలనన్నారు.ఇందుకు సంబంధించి పలు అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఏర్పాట్లు అన్నిటిని పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి వెంట పిఆర్, ఆర్ అండ్ బిఎస్ఈలు చంద్ర శేఖర్ రెడ్డి, ఉమా మహేశ్వర రెడ్డి, పూతల పట్టు ఆర్ఓ చిన్నయ్య, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

### కష్టసుఖాల్లో తోడుగా ఉంటా ..

## సమస్యల పరిష్కారానికి ముందుంటా

– టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని, సమస్యల పరిష్కారానికి ముందుంటానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, పద్మావతిపురం పంచాయతీలో టీడీపీ నాయకులు రవి, గణపతి నాయుడుల ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి నాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుల ఆవేదన అర్థం అవుతుంది. గణపతి నాయుడు నాతో ప్రయాణిస్తాడని ఊహించలేదు. అటువంటి వ్యక్తి టీడీపీలోకి వచ్చాడంటే వైసీపీ నేతలు ఎన్ని ఇబ్బందులు కలిగించి ఉంటారో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడి ప్రధాన సమస్యలు తాగునీరు, రేషన్ పంపిణీ, కాలువలు తరచూ శుభ్రం చేయకపోవడం అని తెలిసింది. 2019లో ఎన్నికలకు ముందు తెలుగు గంగ నీళ్లు కోసం జీవో తీసుకువచ్చాను. దురదృష్టవశాత్తు ఓడిపోవడం జరిగింది. గెలిచిన 6నెలలో రెండు పంచాయితీలకు తెలుగుగంగ నీళ్లు తీసుకువస్తాను. పుణ్యక్షేత్రం తిరుపతికి ఆనుకుని ఉన్న పంచాయితీలో గంజాయి వాడకం అధికమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆయన అనుచరులు గంజాయి వ్యాపారాన్ని 6 మండలాల్లో విస్తరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు 2014 నుంచి 2019వరకు చంద్రబాబు ఉద్యోగాలు కల్పించారు. వైసీపీ ప్రభుత్వంలో 2019 నుంచి 2024 వరకు చంద్రగిరిలో ఒక్క ఇండస్ట్రీ, ఒక్క ఉద్యోగం కల్పించలేకపోయారు. యువతకు వాలంటీర్లు ఉద్యోగాలు మాత్రం ఇచ్చారు. చంద్రబాబు రూ.10 వేలు వాలంటీర్లుకు ఇస్తామంటే వారి వద్ద బలవంతంగా రాజీనామా చేయించారు వైసిపి నేతలు. వారిని రాజకీయ ప్రచారారకు, డబ్బులు పంపిణీకి వాడుకుంటున్నారు. అన్యాయాలను ప్రశ్నించక పోతె తీవ్రంగా నష్టపోతాం... ఓటు ద్వారా తీర్పు చెప్పండి. ఎమ్మెల్యే చెవిరెడ్డి అక్రమంగా సంపాదించిన ఆస్తులు రూ.5వేల కోట్లు. జగన్ సంపాదనలో 10 శాతం ఎమ్మెల్యే సంపాదిస్తున్నారు. ఓటుకు రూ.5 నుంచి 10 వేలు ఇస్తారు. అదంతా ఎర్రచందనం, ఇసుక, మట్టి, గంజాయి, మఠం భూముల్లో సంపాదించినది. డబ్బు తీసుకుని మే 13 వ తేదీ వరుస నెం2 సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని పులివర్తి నాని కోరారు.



# పీడీఎంఎస్ పై అధికారులకు దిశా నిర్దేశం

- జిల్లా ప్రధాన కేంద్రం నుండి పోలింగ్ ప్రక్రియ పరిశీలన
- సత్వర చర్యలు
- మీడియా మానిటరింగ్, వెబ్ కాస్టింగ్, కమ్యూనికేషన్ కంట్రోల్ రూంల ఏర్పాటు
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** పోలింగ్ రోజున పోలింగ్ ప్రక్రియను జిల్లా ప్రధాన కార్య స్థానం నుండి పరిశీలించుటకు, పోలింగ్ కేంద్రంలో సజావుగా ఓటింగ్ జరుగుతోందా అని పరిశీలించడం జరుగుతుందని, వాటి పర్యవేక్షణ కొరకు, సత్వర చర్యలు కొరకు మీడియా మానిటరింగ్, వెబ్ కాస్టింగ్, కమ్యూనికేషన్ కంట్రోల్ రూం ల ఏర్పాట్ల విధి విధానాలపై కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పోలింగ్ రోజున పోలింగ్ ప్రక్రియను జిల్లా ప్రధాన కార్య స్థానం నుండి పరిశీలించుటకు, పోలింగ్ కేంద్రంలో సజావుగా ఓటింగ్ జరుగుతోందా అని పరిశీలించడం జరుగుతుందని, వాటి పర్యవేక్షణ కొరకు, సత్వర చర్యలు కొరకు మీడియా మానిటరింగ్, వెబ్ కాస్టింగ్, కమ్యూనికేషన్ కంట్రోల్ రూం ల ఏర్పాట్ల విధి విధానాలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వెబ్ కాస్టింగ్, పిడిఎంఎస్, మీడియా మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పక్కాగా పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా లలో ప్రసారమయ్యే ఎన్నికల ప్రతికూల అంశాలను మీడియా మానిటరింగ్ కంట్రోల్ రూమ్ నందు పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్ వారితో సమన్వయం చేసుకొని సత్వరమే ప్రతికూల వార్తలపై స్పందించి చర్యలు చేపట్టాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటుతో నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను జిల్లా కంట్రోల్ రూమ్ నుండి పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఎప్పటికప్పుడు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు, సెక్టార్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులకు, బిఎల్ఓ ల వరకు సమాచార సమన్వయం ఏర్పాటుతో ఫిర్యాదు అందిన వెంటనే లేదా ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే స్పందించి పరిష్కారం జరిగేలా చర్యల కొరకు జిల్లా అధికారులను నియోజకవర్గాల వారీగా పర్యవేక్షించేందుకు నియామకం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పోల్ డే మానిటరింగ్ సిస్టం అప్లికేషన్ ను ప్రిసైడింగ్ అధికారులు తదితర ఎన్నికల సంబంధిత అధికారులు తమ సెల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకోవడం, మాక్ పోల్ తదితర సమాచారం ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, సెక్టర్ అధికారులు, సీ – విజిల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా లో స్వీప్ నోడల్ అధికారి ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. తగినంత పోలీస్ బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు పర్యవేక్షణ నోడల్ అధికారి శ్యామ్ మోహన్ వెబ్ కాస్టింగ్ ఏజెన్సీ తో సమన్వయం చేసుకుని పూర్తి స్థాయిలో ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్డిసి మురళి, డిఎల్డిఓ సుశీల దేవి, పిడి డిఆర్డిఎ ప్రభావతి, సిపిఓ ప్రేమ్ చంద్ర రెడ్డి, బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేయండి : ఏఆర్వో

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లు సత్వరం పూర్తి చేయాలని ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో బారికేట్ల నిర్మాణం, సామియానా, విద్యుత్ లైట్ల ఏర్పాట్లు సాయంత్రానికి పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటికే పూర్తిచేసిన విద్యుదీకరణలో భాగంగా స్విచ్ బోర్డులు, లైట్లు, ఫ్యాన్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పెండింగ్ పనులన్నీ శుక్రవారం సాయంత్రానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో పారిశుద్ధ్య పనులు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రజారోగ్య విభాగం అధికారులు, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులతో సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలను శుభ్రం చేసి సంబంధిత ఫోటోలు పంపాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఆవరణాలు, పరిసరాలను మరోసారి పరిశీలించి పారిశుద్ధ్య పరంగా ఏమైనా లోటుపాట్లు ఉంటే సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న ఏఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ

## పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** మే13 న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అందరూ రిటర్నింగ్ అధికారులు, ఎఆర్ఓ లతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ మే13 న జరిగే సార్వత్రిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని సూచించారు. అలాగే బడ్జెట్ అంశాలపై సమీక్షిస్తూ శని వారం మరియు ఆదివారం సెలవు దినాలు కావున పోలింగ్ నిర్వహణ కొరకు బిల్స్ అప్లోడ్ మరియు డిసి బిల్లులు ముందుగానే బ్యాంకు నుండి డ్రా చేసి భద్రపరచుకోవాలి అని, టి.ఏ, డి.ఏ ను పి. ఓ, పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్, తదితర వాటికి ఇవ్వాల్సిన ఉన్న నేపథ్యంలో అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఏర్పాట్లలో ఎక్కడ కూడా నిర్లక్ష్యం ఉండరాదని తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్, రిటర్నింగ్ అధికారులు తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# అదృష్టాన్ని పరీక్షించుకోనున్న పార్టీ అధ్యక్షులు


వైసిపి మండల అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి


టిడిపి మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలో వైసిపి, టిడిపి పార్టీలకు చెందిన అభ్యర్థులను ఆయా పార్టీ అధినేతలు మార్పు చేయడంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో వారి అదృష్టాన్ని పరీక్షించుకోనున్న తరుణం ఆసన్నమైంది. వివరాల్లోకి వెళితే వెదురుకుప్పం వైసిపి మండల పార్టీ అధ్యక్షుడుగా పేట ధనుంజలు రెడ్డి 2014, 2019 ఎన్నికల్లో కొనసాగారు. 2014 ఎన్నికలకు ముందు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కొంతమందిని పోగు చేసుకుని పార్టీ అధ్యక్షుడు టిడిపి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ తనదైన శైలిలో కార్యకర్తలను పోగుచేస్తూ పార్టీకి విధేయుడు ఉండేవారు. 2014 ఎన్నికల్లో వెదురుకుప్పం మండలం నుండి వైసీపీ అభ్యర్థి కె నారాయణస్వామికి 7500 పైగా ఓట్ల మెజార్టీ సాధించడంలో మండల పార్టీ అధ్యక్షుడు పేట ధనుంజయ రెడ్డి కృతకృత్యులయ్యారు. అదేవిధంగా 2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి నారాయణ స్వామికి 12, 500 పైగా ఓట్లు మెజార్టీని సంపాదించి పెట్టారు. 2019 నుండి 2023 వరకు మండల పార్టీ అధ్యక్ష పదవిలో ఉంటూ నారాయణ స్వామికి చేదోడుదోడుగా ధనుంజయలు రెడ్డి ఉంటూ వచ్చారు. 2023 సంవత్సర ప్రారంభంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి మండల పార్టీ అధ్యక్షులను మార్పు చేయడంతో వెదురుకుప్పం మండలం నుండి పేట ధనుంజయ రెడ్డిని కాదని పల్లాలు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కామసాని పద్మనాభ రెడ్డికి మండల పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. కానీ అధ్యక్షుడు మార్పు చేసినప్పటికీ పేట ధనుంజయ రెడ్డి వైసిపి పార్టీకి విధేయుడుగా భావించిన ఆ పార్టీ అధిష్టానం అతనికి వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లోమారిన రాజకీయ సమీకరణలో డిప్యూటీ సీఎం తన కుమార్తె కృపాలక్ష్మికి టికెట్టు సంపాదించి పెట్టారు. వరుస విజయాలతో హ్యాట్రిక్ వైపు అడుగులు వేస్తున్న డిప్యూటీ సీఎం మండల పార్టీ అధ్యక్షుడు మార్పు వెదురుకుప్పం మండలంలో ఎంతవరకు మెజార్టీని సాధించి పెడుతుందోనని పలువురికి ఆసక్తిగా మారింది. పార్టీ అధ్యక్షుడు మార్పుతో రెండు ఎన్నికల కన్నా ఎక్కువ మెజార్టీ వెదురుకుప్పం మండలంలో సాధిస్తే మండల ప్రజల మన్నలను పొందిన వారిగా మిగిలిపోతారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదే రీతిలో 2014, 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులను మార్పు చేసినప్పటికీ మండల ప్రజలు వారిని స్వాగతించ లేదు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ వెదురుకుప్పం మండల పార్టీ అధ్యక్షుడిని మార్పు చేసి కామసాని లోకనాథరెడ్డికి అధ్యక్ష పదవి బాధ్యతలను అధిష్టానం అప్పగించింది. వృద్ధాప్య భారాన్ని మోస్తున్న లోకనాథ్ రెడ్డి పార్టీ విజయానికి తన వంతు కష్టపడుతున్నారు. ఎవరి అదృష్టం ఏ అభ్యర్థిపై మగ్గుచూపుతుందోనని మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### పోతిన మహేష్‌కు

# రాజకీయ జీవితాన్నిచింది జనసేననే

**- జనసేనాని ని విమర్శిస్తే మహేష్ కు కాలం చెల్లినట్లే**

**- నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విజయవాడ వెస్ట్ టౌన్ లో వేస్ట్ గా తిరిగే పోతిన మహేష్ కు రాజకీయ బిక్ష పెట్టింది... మా జనసేనానే అని, అలాంటి పవన్ ను విమర్శించే మహేష్ త్వరలో బుద్ధి చెబుతామని జనసేన నేతలు కిరణ్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీకి అమ్ముడు పోయిన పోతిన మహేష్ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక మూట, ముల్లి సర్దుకోవాల్సిందేనని చురకలు విసిరారు. మహేష్ ఒకప్పుడు చుట్టుపక్కల వారికి కూడా తెలియని వ్యక్తి అని, అలాంటిది జనసేన పుణ్యమా అని రాజకీయంగా ఎంతో ఎదిగి ఎమ్మెల్యే గా పోటీ చేసే స్థాయికి వెళ్లడానికి దోహదపడిన పవన్ కళ్యాణ్ ను విమర్శించడం న్యాయమా అని ప్రశ్నించారు. మా పవన్ అభిమానుల పేరు మీద బినామీ ఆస్తులు వేశారని తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. జనసేనలోకి రాకముందు మహేష్ ఆస్తులు ఎంత, నేడు అమ్ముడుపోయిన తర్వాత పోతిన మహేష్ కి వైసిపి కట్టబెట్టినదెంతో తెలిస్తే మహేష్ రేటు బయటపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పవన్ కళ్యాణ్ ను విమర్శించాడని.. వారాహి యాత్రలో రియల్ గా దిష్టిబొమ్మలాంటి ఆకారంతో ఉండే మహేష్ దిష్టిబొమ్మను కాల్చడం ఆనవాయితీగా మారింది అన్నారు. హైదరాబాదులో ఉండే జనసేన కార్యాలయం రెంట్ తో నడుస్తు న్నదని స్పష్టం చేశారు. మా జనసేనాని కి ఎలాంటి బినామీ లు లేరన్నారు. పవన్ సతీమణి రేణు దేశాయ్ వారి పిల్లల గురించి మాట్లాడితే చూస్తూ సహించేది లేదన్నారు. ఫ్యామిలీ ల గురించి ప్రస్తావించడం మా సంస్కృతి కాదన్నారు. లిబ్లాక్ పకోడా మహేష్‌లి నీకు జీవితాన్ని ఇచ్చిన జనసేనాని కాళ్లు పట్టుకుని నేడు అదే కాళ్లు లాగేయాలని చూస్తే నీకు పుట్టగతులు ఉండవని కిరణ్ హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ ఆకేపాటి సుభాషిని, సుమన్ బాబు, రాజేంద్ర, దుర్గ దేవి, సిద్దు, చందన పాల్గొన్నారు.

# సమాజంలోని రాజకీయాల్లో నైతిక విలువలకు సమాధి..!

## - ఓటర్లను ప్రలోభాలతో నోటుకు ఓటు ఎరా..!

**పెనుమూరు, మేజర్ న్యూస్:** సభ్య సమాజంలో రాజకీయాల్లో నైతిక విలువలను సమాధి కడుతున్నారు. నేడు సమాజంలో నైతిక విలువల గురించి మాట్లాడుకునే పరిస్థితి ఈ సమాజంలో కనబడడం లేదు. గత రాజకీయాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల వారు నైతిక విలువలకు ప్రతి ఒక్కరు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ రాజకీయాల్లో నడుచుకునేవారు. కానీ ప్రస్తుతం సమాజంలో నీ రాజకీయాలలో నైతిక విలువలను అన్ని విధాలుగా సమాధి అవుతున్నాయి. నేడు సాంకేతిక రంగంలో అభివృద్ధి సాధించినప్పటికీ నేడు సభ్య సమాజంలో మనుషుల మధ్య విలువలు కనుమరుగు అవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. నేటి రాజకీయాలలో నైతిక విలువల గురించి మాట్లాడుకోవడం పెద్ద విడ్డూరంగా కనిపిస్తుంది. ప్రజల్లో రాజకీయ నాయకులు అంటే సమాజంలో అభివృద్ధి పరిచే నాయకులని ఒకప్పటి మాట. నేటి సమాజంలో ధన ప్రవాహం, మద్యం ప్రవాహంల మధ్య విలువలు కొట్టుకు పోతున్నాయి. సభ్య సమాజంలో నైతిక విలువలు లేని సమాజంలో జీవనం సాగించే పరిస్థితి నెలకొంది. రాజకీయాల్లో అగ్ర నేతల నుండి గ్రామస్థాయి నేతల వరకు సొంత స్వలాభ్యం కోసం ప్రజల్లో నైతిక విలువలను పూర్తిగా మంటగలిపేస్తున్నారు. దీంతో రాజకీయాల్లో నైతిక విలువలు ఎప్పుడో సమాధి అయిపోయాయి. ఈ రాజకీయ కోణాలలో కుటుంబాలు బంధు వర్గాల మధ్య వైరాన్ని తెచ్చిపెడుతున్నదే తప్ప బంధాలు ఆప్యాయతల మధ్య నైతిక విలువలు కూడా లేకుండా పోతున్నాయి. ఒక ఇంట్లో భర్త ఉదయం ఇంటి నుంచి వెళ్లేటప్పుడు ఒక పార్టీతో వెళ్తూ రాత్రి తిరిగి వచ్చేసరికి మరో పార్టీతో వస్తున్న మనం తో కుటుంబం సైతం ఎవరు ఏ పార్టీలో ఉన్నారనేది అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. నేటి రాజకీయాలలో డబ్బులు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నేటి రాజకీయ సమాజంలో విలువలు లేకపోతున్నాయి. డబ్బుంటే చాలు రాజకీయాల్లో కొనసాగవచ్చని ధైర్యం రాజకీయాల్లో కనిపిస్తూ ఉంది. సమాజంలో రాజకీయాలపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోవడం వల్లే నేటి సమాజంలో డబ్బుతో ఓటుకు....నోటు ఎర వేసి తాము కొమ్ము కాసు నా పార్టీలను గెలిపించుకునేందుకు ప్రజలను ప్రలోభాలకు పెడుతూ ఉంటారు. దీంతో జనం కూడా రాజకీయ నాయకులు పార్టీలు మారుతున్న ఊసరవెల్లులు లాంటి నాయకులు చూసి వారిని అనుసరించే పరిస్థితి నెలకొంది. డబ్బులతో ఓటను కొనుక్కోవచ్చు అనే ధీమా రాజకీయ వర్గాలలోని నాయకుల్లో కనిపిస్తూ ఉంది. ఇలాంటి రాజకీయ నాయకులు ఉన్నంతకాలం ఈ పరిస్థితి కొనసాగుతూనే ఉంటుంది. ప్రజల్లో చైతన్యం రానంతవరకు ఇలాంటి రాజకీయ నాయకులు మనుగడ కొనసాగుతూనే ఉంటుంది. నేటి రాజకీయ చదరంగంలో ఫలితాల విలువలు నమ్మకం నిజాయితీ మంటదలసిపోతున్న పరిస్థితులు కనిపిస్తూ ఉన్నాయి. రాజకీయాల్లో నైతిక విలువలు నమ్మకం నిజాయితీని పెంపొందించడానికి ప్రతి ఒక రాజకీయ వర్గాలు ప్రక్షాళనలో నైతిక విలువలను కాపాడినప్పుడే ప్రజా పాలన నిజాయితీగా సాగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రాబోవు యువతరం రాజకీయ నాయకులు ఇప్పుడైనా నైతిక విలువలను కూడిన రాజకీయ నాయకులు ప్రజా అభివృద్ధికై పాటుపడే నాయకులు ముందుకు రావాలని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

# అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్‌ను గెలిపించండి



**పలమనేరు, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలో పెద్దపంజాణి మండలంలోని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.వి.ఎం శివశంకర్ కు గుర్తు హస్తం గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.అదేవిధంగా వరుస సంఖ్య3 నెంబర్ పై ఓటు వేయాలని ఆయన ప్రజలనుకోరారు. అదేవిధంగా తాను గెలుపొందిన వెంటనేకాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని గ్యారెంటీ అంశాలు 2024 రైతుకు 2 లక్షలు రుణమాఫీ, 10 సంవత్సరాలు గ్యారెంటీ ప్రత్యేక హోదా, ఇల్లు లేని వారికి 5 లక్షలు, కే.జీ టు పీజీ వరకు ఉచిత విద్య, వృద్ధులకు వితంతు వులకు 4వేలు పెన్షన్, వికలాంగులకు 6వేలు పెన్షన్, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ :400 మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రం ద్వారా 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ, రైతులకు పెట్టుబడి క్రింద 50 శాతం లాభంతో మద్దతు ధర, లక్ష ప్రతి సంవత్సరం మహిళకు మహాలక్ష్మి పథకం ద్వారా అందివ్వబడును. ప్రతి పేద కుటుం బంలో ఒక మహిళకు ప్రతి నెల 83 33లబ్ధి చేకూరునన్నారు.ఇవే కాకప్రతి ఇంటికి నీటి కుళాయి అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా శివశంకర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిసిసి అధ్యక్షులు వేణుగోపాల్, రవీంద్రారెడ్డి, దొరస్వామి, పైరోజు, సుబ్రమణి, సిపిఐ నాయకుడు సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి

**శాంతిపురం మేజర్ న్యూస్:** ఎన్నికలను సందర్భం గా శాంతిపురం మండల కేంద్ర లో ఆర్మీ బలగాలతో కవాతును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శిక్షణలో ఉన్న ఐపీఎస్ అధికారులు ఆదిత్య శ్రీవాత్సవ, అభినవ్ జైన్, అజయ్ సింగ్ రాథోడ్ పాల్గొన్నారు. వీధితో పాటు ట్రైనీ డి.ఎస్.పి ఆర్ అభిషేక్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల లో ప్రతి ఒక్కరూ వారి యొక్క ఓటు హక్కును ఒక బాధ్యతగా భావించి రాష్ట్ర మరియు దేశ అభివృద్ధి కోసం వారి యొక్క ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు . ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ఆర్మీ బలగాలతో ర్యాలీని నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను పాటించాల్సి ఉంటుదని, ఈ నిబంధనలో సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు ఎస్సై వి సుమన్, పోలీసులు కేంద్ర ఆర్మీ బలగాలు ఉన్నారు.





## జనసేనలోకి భారీగా చేరికలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ జనసేనలోకి భారీగా చేరికలు జరిగాయి. జనసేన సీనియర్ నాయకులు పొలకల మల్లికార్జున్ ఆధ్వర్యంలో గిరిపురంలో మూడు వందల మందితో మాజీ యువజన కాంగ్రెస్ నాయకులు లచ్చీ రాయల్ అతని స్నేహితులు జనసేన పార్టీలో చేరారు. తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చే పార్టీలో చేరినట్లు లచ్చీరాయల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, టిడిపి సీనియర్ నాయకులు నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణ రెడ్డి, ఊక విజయ్ కుమార్, కట్టా జయరామ్ యాదవ్, మునిరామయ్య, నైనార్ శ్రీనివాస్, యాదవ కృష్ణ పాల్గొన్నారు.

# దొంగ ఓట్లపై వైసీపీకి ఉలుకెందుకు

**ఓటమి భయంతోనే జనసేనపై విమర్శలు**

**గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్న వైసీపీ : ఏ ఎం రత్నం**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో 34 వేల దొంగ ఓట్లు ఉన్నాయని, దొంగ ఓట్లు వేసేందుకు వస్తే జైలుకెళ్లడం ఖాయమని చెబితే బయట నుంచి వచ్చిన వ్యక్తులు దొంగ ఓట్లుపై మాట్లాడడం ఏమిటని కరుణాకర్ రెడ్డి ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని తిరుపతి నియోజకవర్గ జనసేన అబ్జర్వర్, ఏ ఏం రత్నం అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేటు హొటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దొంగ ఓట్లు వేయద్దని తాను విజ్ఞప్తి చేస్తే గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్న చందంగా వైసిపి వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. తాను జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గం అబ్జర్వర్‌గా అధికారకంగా పార్టీ నియమించింది అన్నారు. తాను వలస వచ్చిన వ్యక్తిని కాదని తన తల్లిదండ్రులు కుటుంబం తిరుపతిలోనే ఉన్నారని పుత్తూరు ప్రాంతంలో తాను పెళ్లి చేసుకున్నానని చెప్పారు. ఎక్కడి నుంచో వచ్చిన మీరు నాపై విమర్శలు చేయడం భావం కాదని, మాట్లాడే ముందు ఎవరు ఏంటి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్ మాట్లాడారు.

తిరుపతి నియోజకవర్గంలో దొంగ ఓట్లు తయారీదారులు ఎవరు ప్రజలందరికీ తెలుసు అన్నారు. మీరు చేసిన తప్పు వల్ల అధికారులు సస్పెండ్ అయ్యారు అన్న విషయం గ్రహించాలని సూచించారు. జరగనున్న ఎన్నికల్లో వెబ్ కాస్టింగ్ కెమెరాల ద్వారా ఎన్నికలు ఈసీ పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, జనసేన పార్టీ తిరుపతి పరిశీలకులు కూరగాయల లక్ష్మీపతి, రాజా రెడ్డి, యశ్వంత్ రెడ్డి, అకేపాటి సుభాషిణి పాల్గొన్నారు.

# జనసేనకు జై కొట్టిన జీవకోన

**700 మంది జనసేనలో చేరిక**

**పార్టీ కండువాను కప్పి ఆహ్వానించిన ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీకి రోజురోజుకీ ప్రజాధరణ పెరిగి బలం పొందుకుంటుంది. జనసేనలోకి జీవకోనకు సంబంధించిన ఏడు వందల మంది చేరారు. జనసేన సీనియర్ నాయకులు పొలకల మల్లికార్జున్ నేతృత్వంలో యూత్ కాంగ్రెస్ మాజీ ప్రెసిడెంట్ సుధాకర్, వీర, మణి, సురేష్, వెంకటరమణ, సత్యం, సరస్వతమ్మ, సంతోష్ లతోపాటు ఏడు వందల మంది జనసేనలో చేరారు. వీరికి తెలుగుదేశం...బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేనాని పవన్ కళ్యాణ్ విధివిధానాలు నచ్చి స్వచ్చందంగా పార్టీలో చేరినట్లు సుధాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు రాజారెడ్డి పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అఖండ మెజారిటీతో గెలుపు ఖాయమని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో గత కొన్ని రోజులుగా దివాకర్ రెడ్డి సుడిగాలి చేస్తూ విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం దివాకర్ రెడ్డి స్వగ్రామంలో బారీ స్థాయిలో ఎన్నిక ప్రచారం చేపట్టి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెరుమాళ్ళపల్లి వాసులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా మొదటసారి స్వగ్రామంలోకి విచ్చేసిన దివాకర్ రెడ్డికి టిడిపి నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున బారీ గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రతీ ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రజా ప్రభుత్వం ప్రభంజనం సృషిస్తుందని, చంద్రగిరిలో పులివర్తి నాని అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. గత పది సంవత్సరాలుగా డాలర్స్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎందరికో ,ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు,సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మీ అందరి వెల కట్టలేని ప్రేమ అభిమానాలు పొందుతున్నాను.కనుక మీ అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ,బాగా ఆలోచించి మంచి చేసే మన తెలుగు దేశం పార్టీ కి మనమంతా ఓట్లు వేసి ప్రధానిగా నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే గా పులివర్తిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను అని దివాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ టిడిపి మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, రఘునాథరెడ్డి, కత్తి సుధా, పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, కిషోర్, నిరంజన్, చంద్రమౌళి, గురు సాకేత్, వివేక్ రెడ్డి, రోహిత్, కత్తి వెంకీ, కుమార్, టిడిపి, జనసేన, భాజాపా మండల నాయకులు గ్రామ పంచాయతీ వాసులు పాల్గొన్నారు.



# మీరు చేసిన అవినీతిపై విచారణ ఖాయం

**కరుణాకర్ రెడ్డికి దమ్ముంటే ప్రమాణానికి సిద్ధమా.?**

**ఆరణి శ్రీనివాసులు ఫైర్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజాగళం సభ విజయం కావడంతో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలకు మతిభ్రమించి పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని తెలుగుదేశం...బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టిపి ఏరియాలో నిర్వహించిన సభ విఫలం కావడంతో తండ్రీ కొడుకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. శుక్రవారం ఓ ప్రైవేట్ హొటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లపై కరుణాకర్ రెడ్డి విమర్శలు అర్థరహితం అని అన్నారు. అభివృద్ధి చేసినందుకు ఓటడుగుతున్నామని తండ్రి కొడుకులు చెబుతుండటం చూసి ఊసరవెల్లి కూడా ఆశ్చరపోతుందని ఆయన విమర్శించారు. కొడుకు ఆస్థులకు మార్కెట్ విలువ పెంచుకునేందుకు టిటిడి ఉద్యోగులకు 30 కిలో మీటర్ల దూరంలో ఇంటి స్థలం మూడు లక్షలు కట్టించుకుని కేటాయించి తానేదో వారిని ఉద్ధరించినట్లు మాట్లాడటం కరుణాకర్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. టిటిడి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు కేవలం తన వర్గానికి మాత్రమే పెంచారని మెజార్టీ ఉద్యోగులకు పెంచలేదని ఆయన ఆరోపించారు. తనపై నిత్యం ఆరోపణలు చేస్తున్న కరుణాకర్ రెడ్డి అవి నిజం కాదని నేను భవంతునిపై ప్రమాణం చేయడానికి సిద్ధం...అవి నిజమని ప్రమాణం చేసేందుకు కరుణాకర్ రెడ్డి ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతి పరుడైన కరుణాకర్ రెడ్డి భగవంతునిపై ప్రమాణం చేసేందుకు వెనకాడుతూ కేంద్ర సంస్థలతో విచారణ కోరుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు.

ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు రోజుల్లోనే తండ్రీ కొడుకుల అవినీతిపై విచారణ జరిపి చట్టప్రకారం శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లను ఫ్రస్టేషన్ లో నోటి కొచ్చినట్లు విమర్శిస్తున్నాడని ఆరణి శ్రీనివాసులు అన్నారు. 13వే తేదిన జరిగే పోలింగ్ లో అభినయ్ రెడ్డికి డిపాజిట్ కూడా ప్రజలు దక్కనీయరని ఆయన చెప్పారు. కాగా భూమన కుటుంబ కబంధ హస్తాల నుంచి తిరుపతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని బిజేపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానికులకు నెలలోని మొదటి మంగళవారం ఉచిత దర్శన అవకాశాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. టిటిడి ఉద్యోగులకి, పెన్షనర్స్ అందరికి ఇంటి స్థలం అందేలా చేస్తామని ఆయన చెప్పారు. టిటిడిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, సోసైటీల కింద పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామి ఇచ్చారు. పెద్దకాపు లే అవుట్, చింతలచేను ప్రాంతాలను 22ఏ నుంచి తొలగిస్తామని ఆయన చెప్పారు. భూమన కుటంభం అహంకార నైజాన్ని తిరుపతి ప్రజలు ఓటనే ఆయుధంతో 13న జరిగే పోలింగ్ లో బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, ఏఎం రత్నం, పసుపులేటి హరిప్రసాద్ తదితరులు చెప్పారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి తిరుపతి అధ్యక్షులు చినబాబు, జనసేన పరిశీలకులు లక్షీపతి, సుభాషిణి, కీర్తన, కిరణ్ రాయల్, రాజా రెడ్డి, పాల్గొన్నారు.

